


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ఇంటింటా నెట్‌జీరో... ఆదర్శ గ్రామాలే లక్ష్యం

ఇంటినుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- వివరాలు 5 లో..

# పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర




- పరిశ్రమలు, ఫార్మా కేంద్రాలు, పెట్టుబడులతో నాలెడ్జ్ ఎకానమీ
- డేటా సెంటర్లపై కొందరు తప్పుడు ప్రచారం
- ప్రారంభంకాకుండానే నీళ్లు ఇంకిపోతున్నాయని అపోహల సృష్టి
- ప్రతి గ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి
- మన ఊరు-మన బాధ్యతతో స్వచ్ఛాంధ్ర సాధిద్దాం
- గ్రూప్-1లో అక్రమాలతో ఏపీపీఎస్సీపై నమ్మకాన్ని దెబ్బతీశారు
- గత పాలకుల తప్పిదాలను సరిదిద్దేందుకే మూడేళ్ల సమయం
- అలమండ కోడూరు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు

2

*ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని... అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి ఇక బెల్లానికి మాత్రమే ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాదని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలకు కేంద్రంగా మారుతోందన్నారు. అనకాపల్లిని అన్ని కంపెనీలకు కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.*

## విశాఖ వేదికగా.. 'బ్రిక్స్'బంధం ఆవిష్కరిద్దాం!

### యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సీఎం పిలుపు

### యువజన, క్రీడా మంత్రుల సాంస్కృతిక కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు

*భాష, సంస్కృతి, భౌగోళికంగా విభిన్నమైన బ్రిక్స్ దేశాలను క్రీడలు, యువత ఒక్కటిగా కలుపుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశాలకు విశాఖ వేదిక కావడం గర్వకారణమని సీఎం వ్యాఖ్యానించారు. క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, అవి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య క్రీడా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు విశాఖ కేంద్రంగా 'బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.*

4



## 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

- ఆగస్టు 31న వెలిగొండ ద్వారా జలాలు విడుదల
- మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెల్లింపు
- నిర్వాసితులకు చెక్కు అందజేసిన సీఎం చంద్రబాబు
- 48 రోజుల్లో రూ.768 కోట్లు చెల్లించిన ప్రభుత్వం



*నా రాజకీయ జీవితంలో మరో గొప్ప స్వప్నం ఈనెల 31న సాకారం కాబోతోంది. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు 30 ఏళ్లుగా ఎదురుచూస్తోన్న వెలిగొండ ప్రాజెక్టు ఫలాలు మొదటి దశ ద్వారా అందించబోతున్నాం. ఈ ప్రాజెక్టుకు నాడు శ్రీకారం చుట్టింది మేమే.... ప్రారంభిస్తున్నదీ మేమేనని వినమ్రంగా ప్రకటిస్తున్నాను. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు రూ.768 కోట్లు చెల్లించాం. రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.2,250 కోట్లు ఖర్చు చేసి పనులను వేగంగా పూర్తి చేశాం. ఇక సెప్టెంబరులోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలు తీసుకువెళ్తున్నాం. నీటికోసం ఎదురుచూస్తున్న ప్రాంతాలకు సాగు, తాగు జలాలను అందించడంకంటే గొప్ప సంతృప్తి మరొకటి లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాగు, తాగునీటి భద్రతకు మా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది.*

*- నారా చంద్రబాబు నాయుడు*

6

## సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు!



- నాడూ నేడూ.. ఏనాడూ ఇదే మా సిద్ధాంతం
- యువత రాజకీయాల్లోకి రావాలి
- క్రీడల్లో మహిళల ప్రోత్సాహానికి 'షీ ప్లే'
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లే మా లక్ష్యం
- స్పష్టం చేసిన మంత్రి లోకేష్
- భీమిలిలో మోడ్రన్ జడ్పీ హైస్కూల్ ప్రారంభం
- విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి..

7

*విశాఖ జిల్లా మధురవాడలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను 'ప్రాజెక్ట్ చంద్రా'లో భాగంగా దివీస్ ల్యాబ్స్ సహకారంతో ఆధునీకరించిన అనంతరం విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పాఠశాలకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆధునీకరించిన తరగతి గదులు, క్రీడా మైదానాలు, ఇతర మౌలిక వసతులను మంత్రి లోకేష్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మంత్రి లోకేష్ సరదాగా కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.*

## కలసికట్టుగా పనిచేద్దాం



- దేశంలో అత్యుత్తమ విద్యావిధానం సాధించడమే మన లక్ష్యం
- ఇకపై ప్రతినెలా క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరవుతా
- సంస్కరణలు పూర్తయ్యాయి... ఇక నూరుశాతం ఫలితాపై దృష్టి పెట్టాలి
- క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

8

## టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక



10

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది

జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేష్

చైతన్యరథం



# పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర



- పరిశ్రమలు, ఫార్మా కేంద్రాలు, పెట్టుబడులతో నాలెడ్జ్ ఎకానమీ
- డేటా సెంటర్లపై కొందరు తప్పుడు ప్రచారం
- ప్రారంభంకాకుండానే నీళ్లు ఇంకిపోతున్నాయని అపోహల సృష్టి
- ప్రతి గ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి
- మన ఊరు-మన బాధ్యతతో స్వచ్ఛాంధ్ర సాధిద్దాం
- గ్రూప్-1లో అక్రమాలతో ఏపీపీఎస్సీపై నమ్మకాన్ని దెబ్బతీశారు
- గత పాలకుల తప్పిదాలను సరిదిద్దేందుకే మూడేళ్ల సమయం
- అలమండ కోడూరు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు

మాడుగుల (చైతన్య రథం): ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని... అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి ఇక బెల్లానికి మాత్రమే ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాదని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలకు కేంద్రంగా మారుతోందన్నారు. అనకాపల్లిని అన్ని కంపెనీలకు కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. అలమండ కోడూరులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ అలమండ కోడూరుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిన గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనకాపల్లి జిల్లా ఎన్డీఏకు కంచుకోటగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో అనకాపల్లికి పెట్టుబడులు రాకపోవడంతో జిల్లా వెనుకబడిపోతుందని చాలామంది ఆందోళన చెందారని, ఇప్పుడు విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ సిటీ నిర్మాణం జరుగుతోందని, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు మణిహారంగా ఏఎస్ఆర్ విమానాశ్రయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని సీఎం చెప్పారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు రెక్కలు తొడుగుతుందన్నారు. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు సైతం మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. దేశంలో తొలిసారిగా క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తామన్నారు. ఈ ప్రాంత యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతులు,నైపుణ్యాభివృద్ధి సమన్వయంతో అనకాపల్లిని భవిష్యత్తులో రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## డేటా సెంటర్లకు పోలవరం నీళ్లు

డేటా సెంటర్లపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. డేటా సెంటర్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకముందే నీళ్లు ఇంకిపోతాయని ప్రచారం చేయడం సరికాదన్నారు. ఒక డేటా సెంటర్ ప్రారంభిస్తే ఐదు డేటా సెంటర్ల స్థాయికి ప్రాజెక్టులు వచ్చాయని, ఐదు గిగావాట్ల సామర్థ్యం ఇక్కడికి వస్తే లక్షలాది ఏఐ ప్రొఫెషనల్స్ తయారయ్యే అవకాశం ఉంటుందన్నారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీ నీరు మాత్రమే అవసరమవుతుందని తెలిపారు. పోలవరం నుంచి వచ్చే నీటితో అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువును నింపుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లికి గోదావరి నీటిని తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లికి నీరు పారిస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులను రూ.29 కోట్లతో చేపడతామని, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 30 ఏళ్ల క్రితం శ్రీకారం చుట్టిన వెలిగొండ ప్రాజెక్టును 31న ప్రారంభిస్తున్నామని సీఎం ప్రకటించారు. రెండేళ్లలో రాష్ట్రంలో రూ.2,250 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామని తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి

అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలు రావడం మాత్రమే కాదని సీఎం అన్నారు. పరిశుభ్రమైన ప్రాంతాలు, స్వచ్ఛమైన పర్యావరణం కూడా అభివృద్ధిలో భాగమేనని చెప్పారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత, సమాజహితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్నీ మనవే అన్న భావనతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ధర్మ కోనేరు పునరుద్ధరణ చేపట్టడాన్ని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను సీఎం అభినందించారు. మన ఊరు-మన బాధ్యత సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇల్లు, వీధి, కార్యాలయం, పాఠశాల, మార్కెట్.. ప్రతి ప్రదేశం పరిశుభ్రంగా ఉన్నప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామాన్ని జీరో వేస్ట్ గ్రామంగా మార్చాలని, ఉత్పత్తి అయ్యే ప్రతి వ్యర్థాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తను గుట్టలు గుట్టలుగా పోగేశారని, వర్షాల సమయంలో ఆ చెత్త వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్నారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తామని చెప్పినప్పుడు ఆశ్చర్యంగా చూశారని, ఇప్పుడు చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ రథాల ద్వారా గ్రామాల్లో వ్యర్థాలను సేకరించి, వాటికి ప్రతిఫలంగా నిత్యావసర సరుకులు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతం పెంచేలా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. గత పాలకులు సంక్షేమం పేరుతో రోడ్లను పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం రోడ్ల రూపురేఖలు మార్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

## రాజకీయాల్లో చెత్తనూ తొలగించాలి...

ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ప్రజలు మంచి నాయకత్వాన్ని ప్రోత్సహించినప్పుడే రాజకీయ నాయకులు కూడా తప్పులు చేయకుండా ఉంటారన్నారు.మంచి పనులు చేయాలంటే రాజకీయా ల్లోనూ ప్రక్షాళన అవసరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు మంచి-చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 2019-24మధ్య ఐదేళ్లలో గత ప్రభుత్వం విధ్వంసం, నేరాలనే నమ్ముకుందని సీఎం విమర్శించారు. నకిలీ, కల్తీ మద్యం కారణంగా 30వేల మంది అనారోగ్యంతో చనిపోయారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కల్తీ మద్యం వ్యవహారాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో నచ్చని వారి భూములను 22ఏలో పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి నెలా 9న 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కింద రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను సరిదిద్దేందుకే తమకు మూడేళ్ల సమయం పడుతోందని సీఎం అన్నారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 300కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయని సీఎం తెలిపారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగ నియామకాలు చేపడితే, ఏడాది తర్వాత డీఎస్సీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచేలా గతంలో వ్యవహరించారన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ... వారిని ప్రొత్సహిం చేలా ప్రభుత్వం పని చేస్తుంటే... క్రీడా కోటాలో ఉద్యోగాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించడం సరికాదన్నారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని స్పష్టం చేశారు. గ్రూప్-1 సర్వీసు పరీక్షల మూల్యాంకనంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని సీఎం ఆరోపించారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దడంతో అర్హులైన అభ్యర్థుల భవిష్యత్తు అంధకారమైందన్నారు. ప్లంబర్లు, ఇంటి పనివారు, అటెండర్లు, ఎలక్ట్రీషియన్లతో గ్రూప్-1 సర్వీసు పేపర్లు దిద్దించారని ఆరోపించారు. ఆ వాస్తవాలు వెలుగులోకి వస్తున్న సమయంలో డీఎస్సీపై ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టంనుంచి తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## అసమానతలు తగ్గాలి... పేదరికం పోవాలి

ఆర్థిక అసమానతలు తగ్గి ప్రతి ఒక్కరి ఆదాయం పెరగాలని సీఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధికి అసలైన బెంచ్‌మార్క్ అని చెప్పారు. దీపం-2.0 ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన మొత్తాన్ని నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వచ్చే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. 2047 నాటికి భారత్ అగ్రదేశంగా, వికసిత్ భారత్‌గా అవతరిస్తుందని సీఎం అన్నారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా 2047 నాటికి అధిక తలసరి ఆదాయంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేష్, చింతకాయల విజయ్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





ఉత్తరాంధ్ర అభివృద్ధికి పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1గా తీర్చిదిద్దే లక్ష్యంతో భారీ పెట్టుబడులు, పరిశ్రమలకు బాటలు వేస్తున్నామన్నారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం పరిశ్రమలతో అనకాపల్లి పారిశ్రామిక హబ్‌గా మారుతోందన్నారు. 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్, యువత కోసం స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నెల తొలివారంలో అనకాపల్లికి గోదావరి నీటిని తీసుకొస్తామని వెల్లడించారు. అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రతి గ్రామాన్ని జీరో వేస్ట్ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డేటా సెంటర్లతో నాలెడ్జ్ ఎకానమీకి అనకాపల్లిని చిరునామాగా మారుస్తామని చెప్పారు. 2047 నాటికి అధిక తలసరి ఆదాయంతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు మండలం అలమండలోని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రజలు, పార్టీ శ్రేణులు, అధికారుల నుంచి ఘనస్వాగతం లభించింది. ఒక చిన్నారి సీఎం చంద్రబాబు బొమ్మ గీసి ప్రదర్శించడంతో ముసిరిపోయిన చంద్రబాబు ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడమే కాదు, ఆ బాలుడికి ఆటోగ్రాఫ్ రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాల కోసం వాస్తు పండితుడు రత్తయ్య తనవంతు సాయంగా రూ.50,000 నగదును సీఎం చంద్రబాబు నాయుడు అందించి ప్రశంసలు అందుకున్నారు. పరిశుభ్రతే మన సంకల్పం.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం! పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేయించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సంకల్ప ప్రతిజ్ఞ.. ఆ ప్రాంతంలో మార్మోగింది.


















చైతన్యరథం

# విశాఖ వేదికగా..
# 'బ్రిక్స్'బంధం ఆవిష్కరిద్దాం!

### యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సీఎం పిలుపు
### యువజన, క్రీడా మంత్రుల సాంస్కృతిక కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు






విశాఖపట్నం (చైతన్య రథం): భాష, సంస్కృతి, భౌగోళికంగా విభిన్నమైన బ్రిక్స్ దేశాలను క్రీడలు, యువత ఒక్కటిగా కలుపుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రిక్స్ దేశాల యువజన, క్రీడా మంత్రుల సమావేశాలకు విశాఖ వేదిక కావడం గర్వకారణమని సీఎం వ్యాఖ్యానించారు. క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, అవి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల జీవన విధానానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య క్రీడా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు విశాఖ కేంద్రంగా 'బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. బ్రిక్స్ యువజన, క్రీడా మంత్రుల సమావేశాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం, అధికారిక విందు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశాల మంత్రులు, ప్రతినిధులు, యువ నాయకులు, క్రీడాకారులు, కోచ్‌లకు విశాఖలో సీఎం సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నం నగరానికి సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుందని.. భారత తూర్పు తీరానికి ఈ నగరం ఆభరణమని సీఎం అభివర్ణించారు. తూర్పు కనుమలు, బంగాళాఖాతం కలిసే విశాఖలో ప్రకృతి అందాలు, ఆర్థికాభివృద్ధి అవకాశాలు మేళవించి ఉన్నాయన్నారు. ఉద్యోగాలు, ప్రతిభకు సంబంధించి వరుసగా రెండో ఏడాది విశాఖ దేశంలోనే నంబర్‌వన్ సిటీ ఆన్ ద రైజ్‌గా గుర్తింపు పొందిందని, మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల్లోనూ విశాఖకు స్థానం దక్కిందని తెలిపారు. వ్యూహాత్మక మారిటైమ్ గేట్‌వేగా, టెక్నాలజీ–ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. సుదీర్ఘ తీరప్రాంతం, నైపుణ్యం కలిగిన యువత, ఆతిథ్యమిచ్చే ప్రజలతో విశాఖ నూతన భారతదేశ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. వాటర్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ టూరిజానికి విశాఖలో అపార అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యం, ఉపాధి, ఆర్థిక ప్రగతి

సాంకేతికత ఆధారిత జీవన విధానంలో యువతలో ఒత్తిడి పెరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఒత్తిడిని అధిగమించి మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడానికి క్రీడలు, యోగా, ధ్యానం దోహదపడతాయని చెప్పారు. రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. చురుకైన జీవన విధానం ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనసు, క్రమశిక్షణతో కూడిన జీవితానికి దోహదం చేస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులతో ఆరోగ్యకరమైన సమాజం, ఓ బలమైన ఉత్పాదక శక్తి కలిగిన దేశం నిర్మితం అవుతుందన్నారు. క్రీడల ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజియోథెరపిస్టులు, ఈవెంట్ మేనేజర్లు, పారిశ్రామికవేత్తలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. స్పోర్ట్స్ టూరిజం ద్వారా పెట్టుబడులు, అంతర్జాతీయ ఈవెంట్ల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందన్నారు. క్రీడలు ఆరోగ్యవంతమైన వ్యక్తులతోపాటు బలమైన ఆర్థిక వ్యవస్థలను, శక్తివంతమైన దేశాలను నిర్మిస్తాయని పేర్కొన్నారు. అపెక్స్ 2036 ద్వారా గ్రామీణస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వ్యవస్థను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ప్రతిభను గుర్తించి శాస్త్రీయ శిక్షణ ద్వారా 2036 ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ క్రీడా పోటీలకు సిద్ధం చేస్తామన్నారు. 28 జిల్లాల్లో 56 రెసిడెన్షియల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ స్కూళ్లను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి అకాడెమీలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో వాటిని అనుసంధానిస్తామన్నారు.

## అమరావతి స్పోర్ట్స్ సిటీ..
## నెల్లూరులో క్రీడా తయారీ హబ్

అమరావతి స్పోర్ట్స్ సిటీని కేంద్రంగా పూర్తి స్థాయి స్పోర్ట్స్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం వివరించారు. నెల్లూరులో క్రీడా ఉపకరణాల తయారీ, అపారెల్ టెక్నాలజీ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. విశాఖను అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపీలో శిక్షణ, ఆవిష్కరణ, తయారీ అనే విధానంలో ఓ సమగ్ర ఎకో సిస్టమ్‌ను రూపొందిస్తామన్నారు. బ్రిక్స్ దేశాల్లో ఉన్న ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని కలసి నేర్చుకోడానికి సహకరించడానికి దీర్ఘకాలిక భాగస్వామ్యాలకు ఏపీ సిద్ధంగా ఉందని వివరించారు. విశాఖ కేంద్రంగా బ్రిక్స్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ ద్వారా అథ్లెట్లు, కోచ్‌లు, విశ్వవిద్యాలయాలు, స్పోర్ట్స్ నిపుణులు, స్టార్టప్‌లు, పారిశ్రామిక వేత్తలను అనుసంధానించాలని అన్నారు. క్రీడా ఉపకరణాల తయారీ, హై పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్, వాటర్ స్పోర్ట్స్, అంతర్జాతీయ ఈవెంట్లు, స్పోర్ట్స్ టూరిజంలో భాగస్వామ్యాలకు ముందుకు రావాలని బ్రిక్స్ దేశాలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. భవిష్యత్ ఛాంపియన్లను తయారు చేయటమే లక్ష్యంగా బ్రిక్స్ సహకారం ఉండాలని పిలుపునిచ్చారు.











చైతన్యరథం

## ఇంటింటా నెట్‌జీరో...

# ఆదర్శ గ్రామాలే లక్ష్యం

### ఇంటినుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

### అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

మాడుగుల (చైతన్య రథం): పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చి... గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెట్ జీరో గ్రామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటిస్థాయి నుంచి కాలనీ, గ్రామస్థాయి వరకు పర్యావరణహిత విధానాలను అమలు చేస్తూ.. క్రమంగా గ్రామాలను నెట్‌జీరో కమ్యూనిటీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నెట్ జీరో కార్యక్రమాలను పరిశీలించారు. నెట్ జీరో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధిస్తున్న లక్ష్యాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ, మురుగునీటి నిర్వహణవంటి చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతోపాటు గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.



#### వంటింటి వ్యర్థాలే సేంద్రియ ఎరువులు

నెట్ జీరో కార్యక్రమాలను అమలు చేస్తున్న జె మహేశ్వరరావు నివాసాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. మహేశ్వరరావు, ఆయన సతీమణి ఇంట్లో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటినుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్టింగ్ గుంతల్లో వేస్తూ.. అక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని సీఎంకు చూపించారు. ఇలా ఇంటవండే తడి వ్యర్థాలను ఎరువుగా మార్చడంవల్ల ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుదలతోపాటు వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణకు అయ్యే శ్రమ కూడా తగ్గుతుందని వివరించారు. వ్యర్థాన్ని సమస్యగా కాకుండా వనరుగా మార్చే ఈ విధానం గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

#### మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారం

ఇంటినుంచి వెలువడే మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా నిర్దేశిత గుంతల్లోకి మళ్లించే ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ విధానాన్ని కూడా సీఎం పరిశీలించారు. దీంతో కాలనీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు దోమలు, ఈగల వృద్ధిని నియంత్రించవచ్చని లబ్ధిదారు వివరించారు. ఈ విధానం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేలా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా లబ్ధిదారు ముఖ్యమంత్రికి వివరించారు. దీపం పథకం కింద ప్రభుత్వం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నప్పటికీ..ఇండక్షన్ స్టవ్‌ను ప్రత్యామ్నాయంగా వినియోగించడం ద్వారా గ్యాస్‌పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఇండక్షన్‌తో వంట వేగంగా, పరిశుభ్రంగా ఉండటంతోపాటు గ్యాస్ సిలిండర్ల వినియోగం తగ్గుతుందని వివరించారు. అనంతరం ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్‌ను సీఎం పరిశీలించారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌ను వినియోగించడం ద్వారా అదనపు విద్యుత్ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫీ దిగారు.







## విద్యార్థుల్లో విద్యార్థిగా...

# టీచర్లలో టీచర్‌గా...!

### వాస్తవ సమస్యలను తెలుసుకునే దిశగా విద్యా మంత్రి లోకేష్ వినూత్న ప్రయత్నం



విశాఖ/ విజయనగరం (చైతన్య రథం): సాధారణంగా దేశంలో ఎక్కడైనా ఏదైనా స్కూలుకు విద్యాశాఖ మంత్రి వస్తున్నారంటే జిల్లా అధికారి నుంచి మారుమూల టీచర్ వరకు అలర్ట్ అయిపోతుంటారు. వాస్తవ సమస్యలు తెలిసిపోతాయోమోనని అధికారులు నానా హైరానా పడుతుంటారు. కానీ, విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ రూటే సపరేటు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న లోకేష్... వ్యవస్థలో వాస్తవ సమస్యలను తెలుసుకునేందుకు తన హోదాను పక్కన బెట్టి వారితో మమేకమవుతున్నారు. విద్యార్థుల్లో విద్యార్థిలా, ఉపాధ్యాయుల్లో ఉపాధ్యాయుడిగా మారిపోతూ వారి మనోగతాన్ని తెలుసుకుంటున్నారు. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం చంద్రంపాలెంలో దివీస్ ఆధ్వరాన ఆధునీకరించిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రొటీన్ ఉపన్యాసాలకు భిన్నంగా విద్యార్థుల మనసు తెలుసుకునేందుకు మైక్ ఇచ్చి వారి ఆలోచనలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. చిన్న పిల్లాడిలా మారిపోయి వారు వేసిన సరదా ప్రశ్నలకు అంతే ఖుషీగా సమాధానాలిచ్చారు. గతంలో తాను ఈ స్కూలుకు వచ్చినపుడు అక్కడి గ్రౌండ్ మోకాలి లోతులో మునిగి ఉంది. అప్పట్లో విద్యార్థుల మనోగతాన్ని తెలుసుకున్న లోకేష్ దివీస్ సంస్థను ఒప్పించి, అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రస్తుతం కార్పొరేట్ స్కూలును తలదన్నే విధంగా అధునాతన తరగతి గదులు, ల్యాబ్‌లు, మినరల్ వాటర్ ప్లాంట్, ఆధునాతన ప్లేగ్రౌండ్ ఇక్కడ సమకూరాయి. ప్రస్తుతం అక్కడి సౌకర్యాలతో చిన్నారుల కళ్లలో ఆనందం చూసి మంత్రి లోకేష్ మురిసిపోయారు. ఇదిలావుండగా, విజయనగరం దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో స్కూలు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన లోకేష్... అక్కడ కెమిస్ట్రీ పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, ఎటువంటి అవాంతరం కలిగించకుండా ఉపాధ్యాయులతో కలసి కూర్చుని శ్రద్ధగా ఆలకించారు. ఉపాధ్యాయులతో కలసిపోయి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడారు. మంత్రి లోకేష్ ఆచరణాత్మక ఆలోచనా విధానంపై ఉపాధ్యాయులు,టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# 3 దశాబ్దాల వెలిగొండ కల సాకారం

- ఆగస్టు 31న వెలిగొండ ద్వారా జలాలు విడుదల
- మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెల్లింపు
- నిర్వాసితులకు చెక్కు అందజేసిన సీఎం చంద్రబాబు
- 48 రోజుల్లో రూ.768 కోట్లు చెల్లించిన ప్రభుత్వం



అమరావతి (చైతన్య రథం): మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు పరిహారాన్ని సీఎం చేతుల మీదుగా అందించారు. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది. నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి... 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులున్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా-గోదావరి- కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను. ఐదు నదులను అనుసంధానిస్తే నాలుగు రాష్ట్రాల్లో సమస్యలు తీరిపోతాయి. దేశానికే నీటి సమస్య పరిష్కారమై నీటి భద్రత వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మేలు జరిగేలా ప్రయత్నం చేస్తున్నాం. ఈనెల 31న వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల చేస్తాం. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయి నీరు ఇస్తాం. సెప్టెంబరులోనే హార్టికల్చర్ హబ్‌కు ఫౌండేషన్ వేస్తాం. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు ఉద్యాన ఉత్పత్తుల్ని ఎగుమతి చేసుకునే అవకాశం ఉంటుంది. గత పాలకులు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్‌లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధితోపాటు ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాల్సి ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజల్ని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

## పునరావాస ప్యాకేజీపై నిర్వాసితుల సంతృప్తి

గత ప్రభుత్వం పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని.. నాటి సీఎం ప్రకాశం జిల్లాకు వచ్చినప్పుడు పరిహారం అడుగుతామని నోటీసులు ఇచ్చి బయటకు రాకుండా చేశారని.. ప్రాజెక్టు కింద పొలాలను కోల్పోయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సంతోషం కలిగించిందని వెలిగొండ నిర్వాసిత రైతు కాశిరెడ్డి అన్నారు. చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ఇప్పుడు ప్రారంభిస్తున్నారని.. తాము కలగా భావించిన ప్రాజెక్టు తమ కళ్ల ముందే సాకారమైందని.. తమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు రావటం సంతోషంగా ఉందని నిర్వాసిత రైతు బోగెం శ్రీనివాసులు అన్నారు. తమకు పరిహారం పూర్తిగా అందించిందని.. కాలనీల్లో వసతుల కల్పన బాగుందని నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవటం సంతృప్తిగా ఉందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ సమావేశంలో జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, వెలిగొండ నిర్వాసితులు పాల్గొన్నారు.









మాడుగుల నియోజకవర్గం అలమండకోడూరులో సీఎం చంద్రబాబుకి స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు.









విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు... ఆమె కుమార్తె, అల్లుడుని ఆశీర్వదించారు. కాబోయే దంపతులు అస్మితా నాయుడు, పవన్ మౌళిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

# సమాజమే దేవాలయం..
# ప్రజలే దేవుళ్లు!

- నాడూ నేడూ.. ఏనాడూ ఇదే మా సిద్ధాంతం
- సమాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి
- క్రీడల్లో మహిళల ప్రోత్సాహానికి 'షీ ప్లే' విధానం
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లే మా లక్ష్యం
- స్పష్టం చేసిన విద్యా మంత్రి నారా లోకేష్
- భీమిలిలో మోడ్రన్ జడ్పీ హైస్కూల్ ప్రారంభం
- విద్యార్థులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి..
- సరదాగా వాలీబాల్ ఆట ఆడిన మంత్రి లోకేష్



విశాఖ (చైతన్య రథం): విశాఖ జిల్లా మధురవాడలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలను 'ప్రాజెక్ట్ చంద్ర'లో భాగంగా దివీస్ ల్యాబ్స్ సహకారంతో ఆధునీకరించిన అనంతరం విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పాఠశాలకుచేరుకున్న మంత్రి లోకేష్‌కు వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆధునీకరించిన తరగతి గదులు, క్రీడా మైదానాలు, ఇతర మౌలిక వసతులను మంత్రి లోకేష్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మంత్రి లోకేష్ సరదాగా కాసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యార్థులతో ముఖాముఖి

సాధారణ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు భిన్నంగా ఈసారి మంత్రి లోకేష్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరదాగా, స్ఫూర్తిదాయకంగా సమాధానాలిచ్చారు.

***విద్యార్థి:*** *ఇంతకుముందు మీరు చూసిన చంద్రంపాలెం పాఠశాలకు, ఇప్పుడు చూస్తున్న పాఠశాలకు ఉన్న తేడా ఏంటి?*

***మంత్రి లోకేష్:*** "చంద్రంపాలెం పాఠశాలకు నేను గతంలో రెండుసార్లు వచ్చినప్పుడూ రెండుసార్లు వర్షం పడింది. గతంలో పాఠశాల పరిసరాలు బురదమయంగా ఉండేవి. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఆధునీకరించడంతో పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. నేను పైలెట్ ప్రాజెక్ట్ కింద మంగళగిరిలో ఆధునీకరించిన పాఠశాలకు కూడా మూడుసార్లు వెళ్లలేదు. కానీ ఈ చంద్రంపాలెం జెడ్పీ పాఠశాలకు మాత్రం మూడుసార్లు వచ్చాను. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ఇదే విధంగా అభివృద్ధి చెందాలన్నదే మా లక్ష్యం" అన్నారు.

***విద్యార్థి:*** *మీకు ఇష్టమైన ఆట ఏంటి? ఇప్పటికీ ఆడుతున్నారా?*

***మంత్రి లోకేష్:*** ప్రతి భారతీయుడిలాగే నాకూ క్రికెట్ అంటే ఇష్టం. ప్రతి ఆదివారం నా కుమారుడు దేవాన్ష్‌తో కనీసం రెండు గంటలైనా క్రికెట్ ఆడతాను. అంతకుమించి ముఖ్యమంత్రి నాకు అవకాశం ఇవ్వడం లేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు.

***విద్యార్థిని:*** *క్రీడల్లో మహిళలకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి కదా?*

***మంత్రి లోకేష్:*** "వాస్తవమే. క్రీడల్లో మహిళలు రావడానికి అనేక అడ్డంకులు వస్తున్నాయి. తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడం, పాఠశాలల్లో సరైన క్రీడా వసతులు లేకపోవడం, ఇలా ఏదైనా కావొచ్చు... మహిళలకు క్రీడావకాశాలు తక్కువ ఉంటున్నాయి. అందుకే క్రీడల్లో మరింతగా ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా 'షీ ప్లే' విధానాన్ని తెస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేసి బాలికలకు మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. చంద్రంపాలెం పాఠశాలలోనే ఇద్దరు విద్యార్థినులు బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు. ఇలానే రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థినులు క్రీడారంగంలోకి రావాలి". తెలుగు క్రీడాకారిణి శ్రీచరణి ఉదాహరణను ప్రస్తావిస్తూ.. "శ్రీచరణిని కూడా మొదట్లో క్రికెట్ ఆడేందుకు తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఆడేందుకు అవకాశం కల్పిస్తేనే 10వ తరగతి పరీక్షలు రాస్తానని చెప్పడంతో చివరికి ఆడేందుకు అవకాశం కల్పించారు. ఇప్పుడు తను వరల్డ్‌లోనే ఉత్తమ బౌలర్. ప్రతిభకు సరైన అవకాశం లభిస్తే మహిళలు ప్రపంచస్థాయిలో రాణించగలరనడానికి శ్రీచరణినే నిదర్శనం" అన్నారు.

***విద్యార్థి:*** *చిన్నప్పుడు తక్కువ మార్కులు వస్తే తల్లిదండ్రులు ఎలా స్పందించేవారు?*

***మంత్రి లోకేష్:*** "నా చదువు విషయంలో మా అమ్మ ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించేవారు. ఒకసారి నా రిపోర్ట్ కార్డు మీద మా అమ్మ సంతకాన్ని పెడదామని ప్రయత్నించి దొరికిపోయా. తప్పుడు మార్గాల్లో వెళ్లకుండా మా అమ్మ నన్ను క్రమశిక్షణతో పెంచింది, నన్ను చదివించి, అన్ని విషయాలు నేర్పించింది మా అమ్మే. నేను ఈ స్థాయికి రావడానికి మా అమ్మే ప్రధాన కారణం. నాన్నకు నా మార్కులు గురించి పట్టించుకునేంత సమయం ఉండేది కాదు.

***విద్యార్థి:*** *రాజకీయాల్లోకి రాకపోతే ఏ వృత్తిని ఎంచుకునేవారు?*

***మంత్రి లోకేష్:*** "2005లో చంద్రబాబు ఓడిపోయిన సమయంలో ఆయనతో కలిసి ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లాను. అక్కడ సుమారు 5 వేలమంది చంద్రబాబు రాగానే గౌరవంగా లేచి నిలబడటం చూశాను. ఒక వ్యక్తికి ప్రజలిచ్చే గౌరవాన్ని అక్కడ ప్రత్యక్షంగా చూశాను. రాజకీయాల్లోకి రావాలని అప్పుడే నిర్ణయించుకున్నాను".

***విద్యార్థి:*** *పదో తరగతి ఫలితాలపై పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని ఎందుకు అనిపించింది?*

***మంత్రి లోకేష్:*** మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు విద్యార్థులకు మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకున్నాను. ప్రభుత్వ బడుల్లో చదువుకొని ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫొటోలను కచ్చితంగా పత్రికా ప్రకటనల్లో చూడబోతామని మొదట్లోనే నేను అసెంబ్లీ సాక్షిగా చెప్పాను. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల కష్టానికి నిదర్శనం. వారి ప్రతిభ అందరికీ తెలియాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకుల ఫొటోలు లేకుండా కేవలం విద్యార్థుల ఫొటోలతో ప్రకటనలు ఇచ్చాం".

***విద్యార్థి:*** *మీరు దేవుడిని నమ్ముతారా? మీకిష్టమైన దేవుడు ఎవరు?*

***మంత్రి లోకేష్:*** "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు" అనేది మా సిద్ధాంతం. సమాజం పేదరికం నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయం చేయాలి. సాయం చేసే గుణం ఉంటేనే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతాం. అప్పుడు మీలోనే దేవుడు కనబడతాడు".

***విద్యార్థి:*** *విద్యార్థి దశలో మీకు అత్యంత సంతోషాన్నిచ్చిన విషయమేమిటి?*

***మంత్రి లోకేష్:*** "భారీ వర్షాలు పడినప్పుడు పాఠశాలకు సెలవు ప్రకటిస్తారనే విషయం నాకు చాలా సంతోషంగా ఉండేది. ఇప్పుడు మీకు వర్షం పడినా సెలవు ప్రకటించే అవకాశం లేదు" అంటూ విద్యార్థులను నవ్వించారు.

***విద్యార్థి:*** *'మీ బెస్ట్ ఫ్రెండ్ ఎవరు?'*

***మంత్రి లోకేష్:*** "అది సీక్రెట్" అని సరదాగా సమాధానమిచ్చిన మంత్రి. "పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య సమయంలో ఏర్పడే స్నేహాలను జీవితంలో ఎప్పటికీ మర్చిపోకూడదు. తల్లిదండ్రుల తర్వాత స్నేహితులతోనే మన భావాలను ఎక్కువగా పంచుకుంటాం. జీవితంలో ఏ స్థాయికి వెళ్లినా మంచి స్నేహితులను మర్చిపోవద్దు. తల్లి, తండ్రి, గురువు తర్వాత స్నేహమే ముఖ్యం".

విద్యార్థులను సరదాగా ప్రశ్నలు అడిగిన మంత్రి లోకేష్.. డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, సైంటిస్ట్, టీచర్, బిజినెస్‌మెన్‌వంటి వృత్తుల్లోకి వెళ్లాలని ఎంతమంది కోరుకుంటున్నారో అడిగారు. అనంతరం రాజకీయాల్లోకి రావాలని ఎంతమంది కోరుకుంటున్నారని ప్రశ్నించారు. సమాజంలో తాము కోరుకునే మార్పు తీసుకురావాలంటే విద్యావంతులు, ఆలోచించే యువత పెద్దఎత్తున రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. రాజకీయాలు కేవలం పదవులు, ఎన్నికలకు పరిమితం కాదని, ప్రజల జీవితం, సమాజ భవిష్యత్తును ప్రభావితం చేసే కీలకమైన వేదిక అని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు సమకాలీన అంశాలు, ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు, దేశాభివృద్ధి, సాంకేతికరంగంలో వస్తున్న మార్పులు, జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని, కేవలం ఉద్యోగాల కోసం కాకుండా సమాజం, రాష్ట్రం, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల ప్రశ్నలకు
## దివీస్ ల్యాబ్ డైరెక్టర్ నీలిమ సమాధానాలు

***విద్యార్థి:*** *మీ నాన్నగారి దగ్గరనుంచి మీరు ఏం నేర్చుకున్నారు?*



***నీలిమ:*** "మా నాన్న నుంచి కష్టపడటం నేర్చుకున్నాను. పట్టుదలతో కష్టపడితే తప్పకుండా మంచి ఫలితం వస్తుంది. కష్టపడటమే విజయానికి ప్రధానమైన మార్గమని ఆయన నుంచి నేర్చుకున్నాను".

***విద్యార్థి:*** *మీ జీవితంలో మీరు ఎదుర్కొన్న పెద్ద సమస్య ఏంటి? దాన్ని ఎలా పరిష్కరించారు?*

***నీలిమ:*** "ప్రతి ఒక్కరి జీవితంలోనూ సమస్యలు వస్తూనే ఉంటాయి. అయితే సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా దాన్ని ఒక సవాల్‌గా స్వీకరించాలి. ముఖ్యంగా పెద్ద సమస్యలను పరిష్కరించడంలో టీమ్‌వర్క్ ఎంతో కీలకం. అందరం కలిసి పనిచేస్తే ఎంతటి సమస్యనైనా పరిష్కరించవచ్చు. నా జీవితంలో కూడా సమస్యలు ఎదురైన ప్రతిసారీ నా టీమ్‌తో కలిసి ముందుకు సాగుతాను. వారి అభిప్రాయాలను తీసుకుని, అందరం కలిసి పరిష్కారం కనుగొంటాం".

***విద్యార్థిని:*** *మీరు విద్యార్థిగా ఉన్నప్పుడు పాకెట్ మనీ ఇచ్చేవారు? దాన్ని ఎలా ఖర్చు చేసేవారు?*

***నీలిమ:*** "కాలేజీలో చదువుతున్నప్పుడు మా అమ్మ నాకు నెలకు రూ.100 పాకెట్ మనీ ఇచ్చేవారు. ఆ డబ్బును ఎలా ఖర్చు చేశానో తప్పనిసరిగా లెక్క చెప్పాల్సి వచ్చేది. లెక్క చూపించిన తర్వాతే మరుసటి పాకెట్ మనీ ఇచ్చేవారు. లేకపోతే అమ్మ నన్ను గట్టిగా మందలించేవారు. అయితే మా నాన్న మాత్రం ఈ విషయంలో నన్నేమీ అనేవారు కాదు" అని గుర్తు చేసుకున్నారు.

***విద్యార్థిని:*** *మీ దృష్టిలో అందం అంటే ఏమిటి?*

***నీలిమ:*** "అందం అనేది కేవలం ముఖంలో ఉండదు. నా దృష్టిలో అందం అంటే ఆనందం. ఒక మనిషిలో మనకు ప్రేమ, గౌరవం కనిపించినప్పుడే నిజమైన అందం కనిపిస్తుంది".


***విద్యార్థిని:*** *బిజినెస్ చేయాలనుకునే వారికి మీ సలహా ఏంటి?*

***నీలిమ:*** "ముందుగా స్పష్టమైన కల ఉండాలి. ఆ కలను సాకారం చేసుకోవడానికి కష్టపడాలి. మన కలను నిజం చేసుకోవాలనే పట్టుదలతో కష్టపడితే జీవితంలో ఎక్కడికైనా వెళ్లగలం".

## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమాధానాలు

***విద్యార్థి:*** *మీరు గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రిగా ఉన్న లోకేష్‌కు మీరు ఇచ్చే సలహా, సూచనలు ఏంటి?*

***ఎమ్మెల్యే గంటా:*** "మా ఇద్దరికీ గొడవ పెట్టాలని ప్లాన్ చేశావా? (నవ్వుతూ). ఒక విజనరీ లీడర్ దగ్గర మంత్రిగా పనిచేసే అవకాశం నాకు వచ్చింది. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. ఐదేళ్లలో దాదాపు 11 జాతీయస్థాయి సంస్థలను తీసుకువచ్చాం. విదేశాలకు వెళ్లి అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేశాం. 2019 తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దాన్ని తిరిగి గాడిలో పెట్టడం అంత సులభం కాదు. కానీ లోకేష్ ఈ సవాల్‌ను స్వీకరించారు. పాదయాత్ర చేయవద్దని మేము చెప్పినా ఆయన చేశారు. మంగళగిరి నుంచి పోటీ చేయవద్దని చెప్పినా అక్కడి నుంచే పోటీ చేసి గెలిచారు. మంత్రిగా మేము ఐదేళ్లలో నేర్చుకున్న విషయాలను ఆయన ఒక్క ఏడాదిలోనే నేర్చుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు కేటాయించిన సమయాన్ని పూర్తిగా విద్యార్థుల కోసమే కేటాయిస్తున్నారు. రాజకీయ నాయకులకు ఆ సమయాన్ని ఇవ్వడం లేదు. అందుకే ఆయనకు ప్రత్యేకంగా సలహా ఇవ్వాల్సిన అవసరం లేదనుకుంటాను" అన్నారు



మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మంత్రి నారాయణ, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని కలిశాను. అప్పుడు వారు నాకు ముఖ్యమైన సలహా ఇచ్చారు. ప్రతి పాఠశాలలో ప్రాథమిక తరగతులకు 'వన్ క్లాస్ –వన్ టీచర్' విధానాన్ని తీసుకువస్తే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని. వారి సూచనను పరిగణనలోకి తీసుకుని ఆ విధానాన్ని అమలు చేశాం. ప్రస్తుతం 10 వేల పాఠశాలల్లో 'వన్ క్లాస్ – వన్ టీచర్' విధానం అమల్లో ఉంది" అని తెలిపారు.

### దివీస్ ల్యాబ్స్‌కు మంత్రి లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు

చంద్రంపాలెం పాఠశాలను ఆధునీకరించేందుకు పిలుపునిచ్చిన వెంటనే.. ఖర్చు ఎంతవుతుందనే ఆలోచనచేయకుండా ముందుకువచ్చి పాఠశాలను ఇంత అద్భుతంగా అభివృద్ధిచేసిన దివీస్ ల్యాబ్స్ డైరెక్టర్ నీలిమకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంతో కలిసి విద్యారంగ అభివృద్ధికి దివీస్‌ల్యాబ్స్ అందించిన సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, దివీస్ ల్యాబ్ సిబ్బంది, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కలసికట్టుగా పనిచేద్దాం

- దేశంలో అత్యుత్తమ విద్యావిధానం సాధించడమే మన లక్ష్యం
- ఇకపై ప్రతినెలా క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరవుతా
- సంస్కరణలు పూర్తయ్యాయి... ఇక నూరుశాతం ఫలితాపై దృష్టి పెట్టాలి
- మారుతున్న చిన్నారుల ఆలోచనలకు అనుగుణంగా బోధనా పద్ధతులు
- క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



విజయనగరం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలో నెం.1గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఇందుకోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులంతా కలసికట్టుగా పనిచేయాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విజయనగరం దాసన్నపేట జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ... విద్యావ్యవస్థలో ప్రజాప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక పూర్తిగా అభ్యసనా ఫలితాలపైనే ఉపాధ్యాయులంతా దృష్టిసారించాలి. ఇకపై నెలకోసారి క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్‌లో పాల్గొని ఉపాధ్యాయుల క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకుంటా. సంస్కరణల కారణంగా గత ఏడాది అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఇది తొలిమెట్టు మాత్రమే. నూరుశాతం ఫలితాల సాధనపై దృష్టిసారించాలి. ఇన్నొవేటివ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి లేని విధంగా మెళకువలు నేర్పాలి అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## యువగళం పాదయాత్ర సమయంలో సంస్కరణల ఆలోచన

యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సమయంలో ఉపాధి కోసం పిల్లాపాపలతో వలస వెళ్లే కుటుంబాలను చూశాను. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గమనించాను. విద్యారంగంలో సంస్కరణలు తేవాలని ఆనాడే నిర్ణయించుకున్నా. అత్యంత సవాళ్లతో కూడిన విద్యాశాఖ ఎందుకని చాలామంది సన్నిహితులు నన్ను అడిగారు. సమాజంలో మార్పు తీసుకురావడం విద్య ద్వారానే సాధ్యమని నమ్మే వ్యక్తిని నేను. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో విభిన్న నేపథ్యం కలిగిన వారు అధికంగా ఉంటారు. వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. విశాఖలో ఓ ప్రైవేటు స్కూలు టీచర్ చిన్నారిపై చేయి చేసుకోవడంతో చిన్నారి చనిపోయిన బాధాకరమైన ఘటన నన్ను కలచివేసింది. పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కాలం మారింది, విద్యార్థులు ప్రశ్నించే రోజులు వచ్చాయి. క్రిటికల్, ఎనలిటిక్ థింకింగ్, అసెస్‌మెంట్, కరిక్యులమ్ మార్పులు, బెస్ట్ ప్రాక్టీసెస్ కోసం క్లస్టర్ మీటింగ్స్ నిర్వహిస్తున్నాం. చిన్నారులకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఉపాధ్యాయులు సమ్మేటివ్, ఫార్మేటివ్ టెస్ట్, ఫలితాలపై శ్రద్ధ వహించాలి అని మంత్రి దిశానిర్దేశం చేశారు.

## ఈ ఏడాది మరో 3వేల టీచర్ పోస్టుల భర్తీ

విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో 10వేల స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చా. డిఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశా. మరో 3వేల పోస్టులు ఈ ఏడాది మరో డిఎస్సీ ద్వారా భర్తీ చేయబోతున్నాం. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్, ఫిన్లాండ్ పంపాం. అక్కడ టీచర్ల నేర్చుకున్న ఉత్తమ బోధనా పద్ధతులను రాష్ట్రంలో అమలుచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిశనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. సంస్కరణల ఫలితంగా గత ఏడాది అద్భుతమైన ఫలితాలు సాధించాం, ఇది తొలిమెట్టు మాత్రమే. నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలి. పిల్లలు ఆనందకరమైన, ఆటపాటల వాతావరణంలో చదువుకోవాలన్నదే నా ఆలోచన. మన ఆలోచనలు, విధానాలు విద్యార్థి కేంద్రంగా మాత్రమే ఉండాలి. లీప్ యాప్‌లో ప్రతి టీచర్ తమ సలహాలను నమోదు చేయాలని కోరుతున్నా. క్రియేటివ్ క్లబ్, లీడర్‌షిప్ క్లబ్, లాంగ్వేజ్ క్లబ్, మ్యాథ్ అండ్ సైన్స్ క్లబ్, గ్రీన్ క్లబ్, స్పోర్ట్స్ క్లబ్, యాంటీ డ్రగ్స్ క్లబ్ (ఈగల్ క్లబ్)లపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. క్రమం తప్పకుండా వృత్తిపరమైన అభివృద్ధి సెషన్ల ద్వారా ఉపాధ్యాయులు నైపుణ్యాలను పెంపొందించు కోవాలి అని మంత్రి సూచించారు.

## మారుతున్న చిన్నారుల ఆలోచనను పసిగట్టాలి

ఇటీవల ఒక కొడుకు సొంత తల్లిని చంపేశాడు. మరోచోట పిల్లలు టీచర్‌పై దాడిచేసిన ఘటన కూడా చోటుచేసుకుంది. జనరేషన్ల మధ్య సెన్సిటివిటీ పెరిగింది. మూడుతరాలు మారాయి. పిల్లలు మారుతున్నారు. వారి ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోవాలి. ఇటువంటి పరిస్థితుల్లో నైతిక విలువల ఆవశ్యకతను గుర్తించి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ద్వారా విలువలతో కూడిన విద్యపై ప్రత్యేక పాఠ్యాంశాలు తయారు చేయించాం. ఇదే సమయంలో తల్లిదండ్రులు, మహిళలను గౌరవించడంపై విద్యార్థులకు చిన్నతనం నుంచే శిక్షణ ఇవ్వాలి. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించే టెక్నిక్స్‌పై టీచర్లు శ్రద్ధ వహించాలి. చేపట్టిన సంస్కరణల్లో కొన్నింటిలో లోపాలు ఉండొచ్చు. ఉపాధ్యాయులు లీప్ యాప్ ద్వారా తెలియజేస్తే సరిదిద్దుకుంటాం. ఇప్పటివరకు పకడ్బందీ సంస్కరణలు తెచ్చాం. ఇక సంస్కరణలు ఉండవు, పూర్తిగా ఫలితాలపై మాత్రమే అందరూ దృష్టి పెట్టాలి. ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసేవాళ్లంతా క్వాలిఫైడ్ టీచర్లు. అనేక కారణాలవల్ల గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డారు. గత రెండేళ్లుగా ఉపాధ్యాయులపై బోధనేతర భారాన్ని పూర్తిగా తగ్గించాం. ప్రతి శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు వింటున్నాం. ఇప్పుడు ఇక లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే శ్రద్ధ వహించాలి. కొంతమేర ఫలితాలు వచ్చాయి. అయితే ముఖ్యమంత్రి ఆ ఫలితాలపై సంతృప్తి చెందడం లేదు. నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి. మీకు అండగా నేనుంటా. రాబోయే ఐదేళ్లలో దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌వైపు చూసేలా అత్యుత్తమ విద్యావిధానానికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.






## జాతీయస్థాయి ఉత్తమ టీచర్లకు అభినందనలు

### విద్యా మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన విజయ నగరం జిల్లా నెల్లిమర్ల మండలం చినమల్లుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కౌలూరి రాజేష్‌కి విద్యా మంత్రి నారా లోకేష్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఏఐ సహా యంతో ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించడంతో పాటు, వాట్సాప్ ఆటోమేషన్ ద్వారా శిక్షణనిచ్చి వేలాది విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలలో సీట్లు సాధించేలా ప్రణాళిక బద్ధంగా పనిచేసిన మాస్టారు పాఠ్యపుస్తక రచయితగా విద్యాప్రయా ణంలో భాగమయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, టీచరై.. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక కావ డం రాజేష్ అంకితభావానికి నిదర్శనం. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా గాంధారికి చెందిన ప్రధానోపాధ్యాయురాలు బొంపెల్లి భవాని, అండమాన్ నికోబార్ దీవుల నుంచి జెల్లి ప్రకాష్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# చైతన్యరథం













విజయనగరం జిల్లా పర్యటనలో ఏపీ విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది. ఎక్కడ చూసినా జెన్ జెడ్ యువత, స్కూలు పిల్లలు, పెద్దలు, పెద్దఎత్తున పార్టీ శ్రేణులు యువనేతను కలిసేందుకు ఉత్సాహం చూపించారు. అడుగడుగునా ప్రజలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా స్వాగతం పలికారు. రోడ్లకు ఇరువైపులా భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో పండుగ వాతావరణం కనిపించింది. లోకేష్‌ను చూసేందుకు, కలిసేందుకు యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సందడి మరింత పెరిగింది. జై లోకేష్ నినాదాలతో విజయనగరం మార్మోగగా.. అభిమానుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో మంత్రిని సత్కరించేందుకు పలువురు పోటీపడ్డారు. మంత్రిపై అభిమానులు పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ లోకేష్ ముందుకు సాగారు. లోకేష్ పర్యటనతో విజయనగరం ప్రధాన రహదారులు, కార్యక్రమ ప్రాంగణాలు సందడిగా మారాయి. మంత్రికి లభించిన అపూర్వ స్వాగతం విజయనగరంలో నెలకొన్న ఉత్సాహానికి, ప్రజాభిమానానికి ప్రతిబింబంగా నిలిచింది. విశాఖ జిల్లా మధురవాడ ప్రాంతం చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో దివీస్ ల్యాబ్స్ సహకారంతో అభివృద్ధి చేసిన మౌలిక వసతులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఆధునీకరించిన తరగతి గదులు, మైదానాలు, మౌలిక వసతులను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి లోకేష్ విద్యార్థులతో సరదాగా కాసేపు వాలీబాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపర్చారు.













# టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక

- కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది
- కార్యకర్తల సంక్షేమానికి రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- డీఎస్సీపై జగన్‌కు ఐదోసారి సవాల్.. టైమ్, డేట్ ఫిక్స్ చెయ్.. చర్చకు సిద్ధం..!
- త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలి
- విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేష్ పిలుపు

విజయనగరం (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించే బాధ్యత తనదేనని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. కార్యకర్తలు తనను వెతుక్కుంటూ రావాల్సిన అవసరం లేదని, కష్టపడే కార్యకర్తలను తానే వెతుక్కుంటూ వస్తానని స్పష్టం చేశారు. విజయనగరం నియోజక వర్గంలో పర్యటించిన నారా లోకేష్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజలతో మమేకం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... విజయనగరం టీడీపీకి కంచుకోట అని పేర్కొన్నారు. విజయనగరం విద్యాలయాల నగరంగా, గొప్ప వ్యక్తులు పుట్టిన భూమిగా, పైడితల్లి అమ్మవారి పుణ్యభూమిగా ప్రత్యేకత కలిగి ఉందన్నారు. గజపతి రాజుల సేవలు, దాతృత్వం కారణంగా విజయనగరం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు.

### ప్రజా శ్రేయస్సే అదితి గజపతిరాజు నిరంతర ఆలోచన

"విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్నారు. అసెంబ్లీలో అదితి ప్రతిరోజూ మూడుసార్లు నావద్దకు వచ్చి నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి గురించే మాట్లాడతారు. నాకు ఇది చేయండని స్వార్థ ప్రయోజనాల కోసం ఎప్పుడూ ఎవర్నీ అడగలేదు.నిరంతరం ప్రజలశ్రేయస్సు కోసమే ఆమె ఆలోచిస్తుంది. జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యూసిటీ నిర్మాణానికి ఎదురైన అడ్డంకులను అధిగమిస్తూ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ఆమె పట్టుదలతో పని చేస్తున్నారు.మన పిల్లలకు ఏవియేషన్ విద్యను అందు బాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎడ్యూసిటీకి 150ఎకరాల భూమిని ఉచితంగా గజపతి రాజు కుటుంబం ఇవ్వడం గర్వకారణం" అన్నారు.

### అశోక్ గజపతిరాజు సేవలు స్ఫూర్తిదాయకం

పార్టీ, ప్రజల సంక్షేమానికి నిరంతరం ఆలోచించే వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఆయన నానో కారులో తిరిగినా రాజసం మాత్రం రోల్స్ రాయిస్‌లాగా ఉంటుంది. అశోక్ గజపతిరాజుని చాలా ఇబ్బందులు పెట్టారు. అర్ధరాత్రి అరెస్ట్‌చేయాలని చూశారు. సింహా చలం ట్రస్ట్ నుండి తీసేయాలని చూశారు. రాముడి శిరస్సును తొలగించినప్పుడు చంద్రబాబు, అశోక్ గజపతిరాజు వస్తుంటే లారీ అడ్డంపెట్టి అడ్డుకోవాలని చూశారు. చంద్రబాబు, అశోక్ గజపతి రాజుపై అక్ర మకేసులు బనాయించారు. ఎన్ని కేసులు పెడితే మన నాయకులకు అంతబలం.నాపైనే 24కేసులు పెట్టారు. మర్డర్ కేసుమాత్రమే నాపై పెట్టలేదు. అది కూడా పెట్టివుంటే నాలో మరింత కసి పెరిగేది. గొడ్డలి పార్టీకి 11 కూడా వచ్చేవి కాదు" అని పేర్కొన్నారు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

"గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారు. ప్రజలిచ్చిన విజయానికి ప్రతిఫలంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర అభి వృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయి. భోగాపురం విమానాశ్రయాన్ని దేశంలోని అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా అభివృద్ధి చేస్తున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థలను ఉత్తరాంధ్రకు తీసుకురావడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది.ఉత్తరాంధ్రకు పెట్టుబడులు, పరిశ్రమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం" అని మంత్రి లోకేష్ వివరించారు.

### అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొట్టండి

"ఉత్తరాంధ్రలో పరిశ్రమలు, పెట్టుబడులు రావడాన్ని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు చేస్తోంది. కాగ్నిజెంట్ సంస్థకు భూ కేటాయింపును నిలిపివేయాలని వైసీపీ ఎంపి గురుమూర్తి కోర్టులను ఆశ్రయించడం ఇందుకు ఉదాహరణ. హైకోర్టు కూడా కాగ్నిజెంట్ సంస్థకు భూమిస్తే తప్పేంటి అని చేసినవ్యాఖ్యలు గొడ్డలి పార్టీకి చెంపపెట్టు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనించాలి. అభివృద్ధిని అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీచేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది" అని లోకేష్ గుర్తు చేశారు.

### కార్యకర్తలే పార్టీకి బలం

"కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. 2025 మహానాడులో 'కార్యకర్తే అధినేత' అనే భావనకు ప్రాధాన్యతనిచ్చాం. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారికి తగిన గౌరవం, బాధ్యతలు కల్పిస్తున్నాం. కార్యకర్తల సంక్షేమానికి రూ.160కోట్లు ఖర్చుచేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులను న్యాయబద్ధంగా తొలగించే చర్యలు చేపట్టాం. ఇప్పటికే 75శాతం కేసులు న్యాయ బద్ధంగానే పరిష్కరించాం. మిగిలిన కేసుల వివరాలను పార్టీ దృష్టికి తీసుకురావాలి, న్యాయపరంగా అండగా ఉంటాం. నీరు-చెట్టు బిల్లులు పెండింగ్‌లో ఉన్న కార్యకర్తలు వివరాలను పార్టీ దృష్టికి తీసుకురావాలి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పార్టీలో అలకలకు స్థానం లేదు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన సంస్కరణలు తీసుకొస్తున్నాం. సామాన్య కార్యకర్తలే ఎంపీలు, పొలిట్ బ్యూరో సభ్యులయ్యారు" అని లోకేష్ స్పష్టం చేశారు.



### రప్ప రప్పా బ్యాచ్‌కు పార్టీలోకి నో ఎంట్రీ

"వైసీపీ రప్ప రప్ప అంటే చూస్తూ ఊరుకోం. చట్టాన్ని ఉల్లంఘిస్తే బొక్కలో వేసే బాధ్యత నాది. రెడ్ బుక్ దాని పని అదిచేసుకుంటూ పోతుంది. అందరినీ గుర్తు పెట్టుకున్నా. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనపై దుష్ప్రచారం చేసిన వాళ్లు గుర్తున్నారు. మన పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వాళ్ళు తిరిగి పార్టీలోకి రావా లని చూస్తున్నారు. వారికి నో ఎంట్రీ. ఇక్కడ హౌస్ ఫుల్" అని అన్నారు.

### 'మై టీడీపీ' యాప్ ద్వారా కార్యకర్తలకు పార్టీతో అనుసంధానం

"గ్రామస్థాయిలోని బూత్ అధ్యక్షుడి నుంచి జాతీయ నాయకత్వం వరకు పార్టీ కార్యకర్తలను అనుసంధానం చేయడానికి 'మై టీడీపీ' యాప్‌ను తీసుకొచ్చాం. కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజలు నిర్వహించే వ్యక్తిగత కార్యక్రమాలను కూడా యాప్‌లో నమోదు చేయాలి. ఇంటింటికీ టీడీపీ కార్య క్రమాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రజలతో మమేకం కావాలి. కార్యకర్తలు నన్ను వెతుక్కుంటూ రావడం కాదు, మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చే బాధ్యత నాది. కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించే బాధ్యత పార్టీదే" అని నారా లోకేష్ స్పష్టం చేశారు.

### సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

"రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు పెట్టుబడులు, మౌలిక సదు పాయాలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దేశంలోనే అత్యధికంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం మనది. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం పథకం, మత్స్యకార భరోసా, చేనేత కార్మి కులకు ఉచిత విద్యుత్, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలు స్తోంది. రోడ్ల నిర్మాణం, డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం" అని మంత్రి లోకేష్ వివరించారు.

### డీఎస్సీపై జగన్‌కు మరోసారి సవాల్

"డిఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా కూడా తెలియని స్థితిలో జగన్ ఉన్నాడు. డిఎస్సీ నియామకాల విషయంలో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ కోర్టుకు వెళ్ళి పిటిషన్లు వేశారు. కోర్టు కూడా ఎక్కడా కూటమి ప్రభుత్వాన్ని తప్పుబట్టలేదు. పారదర్శకంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. జగన్ రెడ్డికి ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియదు. కనీస అవగాహన కూడా లేని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేశాడు. ఐదేళ్ళలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు, ఒక్క డీఎస్సీ విడుదల చేయలేదు, వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ అంటే ఏంటో కూడా జగన్‌కు అర్థం కాలేదు. అసెంబ్లీలో గొడ్డలిపార్టీ చేసే ప్రతి దుష్ప్ర చారానికి సమాధానం చెప్పాను. డీఎస్సీపై చర్చిద్దా మని జగన్‌కు ఛాలెంజ్ చేశాను. అయినా జగన్ రాలేదు. ఈరోజు కూడా ఐదోసారి ఛాలెంజ్ చేస్తున్నా. టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్. డీఎస్సీపై చర్చకు రా..! తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు. బయటి రా..! ఐదేళ్లు వేచి చూసి కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను జగన్ అవమానిస్తున్నారు. జగన్ చెప్పిన అబద్ధాలను కార్యకర్తలు తిప్పికొట్టాలి" అని లోకేష్ పిలుపునిచ్చారు.

### ప్రజలతో మమేకమే కార్యకర్తల ప్రధాన బాధ్యత

"2019లో మంగళగిరిలో ఓటమిని సవాల్‌గా తీసుకుని ప్రజల్లో నిరంతరం ఉన్నాను. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడంవల్ల నాకు, మంగళగిరి ప్రజలకు మధ్య బలమైన అనుబంధం ఏర్పడింది. 2024లో మంగళగిరి ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం మాత్రమే కాకుండా, ప్రతి కార్యకర్త ప్రజలతో వ్యక్తిగతంగా మమేకం కావాలి. అప్పుడే పార్టీకి, ప్రజలకు మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుంది. సమస్యలపై పోరాడండి. పరిష్కారం అయ్యే వరకు వదలకండి. ప్రజలకు, మనకు మధ్య ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

"త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. పంచాయతీ నుంచి ఢిల్లీ వరకు కూటమి ప్రభుత్వముంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. కూటమి పార్టీల మధ్య చిన్నచిన్న సమస్యలుఉన్నప్పటికీ సమన్వయంతో ముందుకు సాగాలి. కూటమి ఐక్యతను దెబ్బతీసేలా గొడ్డలిపార్టీ చేస్తున్నప్రలోభాలకు ఎవ్వరూ లొంగవద్దు. రాబోయే ఎన్నికల్లో గత విజయాల కంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి" అని మంత్రి లోకేష్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### కష్టపడి పనిచేద్దాం.. ప్రజలతో మమేకమవుదాం

"అధికారం ఉందనే అహంకారం ఎవరికీ ఉండ కూడదు.ప్రజలే అంతిమ నిర్ణేతలని గుర్తుంచుకోవాలి. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా కుటుంబ సభ్యులే. ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి. ప్రజల కోసం పనిచేద్దాం.. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం.. కార్య కర్తల కష్టానికిగుర్తింపునిద్దాం..కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని నారా లోకేష్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు అదితి గజపతి రాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీదేవి, విజయనగరం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, నియోజకవర్గ పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రతి కార్యకర్తతో నారా లోకేష్ ఫొటో దిగారు.







టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక అని మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టం చేశారు. 'కార్యకర్తే అధినేత' అన్న పార్టీ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తామని పార్టీ శ్రేణుల సమావేశంలో భరోసా ఇచ్చారు. కార్యకర్తల సేవలను గుర్తించడంలో భాగంగా ఉత్తమంగా పనిచేసిన కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి వేదికపైనే ప్రశంసలు అందించి అభినందించారు. కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లోకేష్ అభినందించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు తన వద్దకు రావాల్సిన అవసరం లేదని.. కష్టపడే కార్యకర్తలను తానే వెతుక్కుంటూ వస్తానని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హామీనిస్తూ.. కష్టపడే కార్యకర్తలకు తగిన బాధ్యతలు, అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. ఉత్తమ కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కార్యకర్తల కృషికి గుర్తింపు.. పార్టీ బలోపేతానికి ప్రోత్సాహం అన్న సందేశాన్ని లోకేష్ ఆచరణలో చూపించారు.











# మరోసారి సర్కారీ కొలువుల జాతర

- **2026 జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం**
- **10,060 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్**
- **ఇప్పటికే అత్యంత పారదర్శకంగా 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**
- **6,100 కానిస్టేబుల్ పోస్టులు కూడా..**
- **నిరుద్యోగ యువతకు అండగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్**
- **ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా భారీగా పెట్టుబడుల ఆకర్షణ**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం మరోసారి తీపి కబురు అందించింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి అత్యంత పారదర్శకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉపాధ్యాయ నియామక ప్రక్రియను చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించింది. అదే విధంగా 6,100 కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది.

తాజాగా 2026 జాబ్ క్యాలెండర్ కింద రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం 10,060 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను ఒకేసారి కాకుండా అభ్యర్థుల సౌలభ్యం, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా నాలుగు విడతల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలి దశలో 1,523 పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే అధికారికంగా నోటిఫికేషన్ జారీ అయింది. 1,523 పోస్టులు- ఉన్నత విద్యాశాఖ ద్వారా మే 15నే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ ప్రక్రియ ప్రారంభించారు.

రెండో దశ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ దశలో మొత్తం 3,231 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. వీటిలో పరిపాలనా విభాగంలో అత్యంత కీలకమైన గ్రూప్-1 కేటగిరీలో 149 పోస్టులు ఉండగా, నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పోలీస్, అటవీ, ఎక్సయిజ్, తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇందులో 542 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు, 205 ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు, 182 సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్, 116 ఏఆర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఉన్నాయి. 305 ఫైర్‌మెన్ అండ్ డ్రైవర్ ఆపరేటర్లు.. 400 ఎక్సయిజ్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నారు.

ఇక మూడో దశ నోటిఫికేషన్‌ను అక్టోబర్ 15న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ విడతలో 2,311 ఉద్యోగాలను భర్తీ చేయనుండగా, వీటిలో గ్రూప్-2 కేటగిరీ కింద 673 పోస్టులు ఉన్నాయి. ఇందులో అత్యంత కీలకమైన డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు 200 వరకు ఉన్నాయి. వీటితో పాటు వివిధ ఇంజినీరింగ్ సర్వీసులు, ఇతర సాంకేతిక, పరిపాలనా విభాగాల్లోని 1,638 పోస్టులను కూడా మూడో దశలోనే నోటిఫై చేయనున్నారు.

నీటిపారుదలశాఖలో 224 పోస్టులు, పంచాయతీరాజ్ శాఖలో 173 పోస్టులు, రోడ్లు, భవనాలశాఖలో 79 పోస్టులు, ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంలో 629 పోస్టులు, 164 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 196 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు.. 104 దేవాదాయశాఖ ఈవో పోస్టులు భర్తీ చేయనున్నారు.

నాలుగో దశలో 2,995 పోస్టులకు అక్టోబర్ 15న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో టీచర్ పోస్టులతో పాటు మరికొన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

పూర్తి వివరాలు http://goir.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్థికశాఖ అధికారులు జీవో జారీ చేశారు.

ఏకకాలంలో గ్రూప్స్, పోలీస్, ఇంజినీరింగ్, ఉపాధ్యాయ కొలువుల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్‌తో ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో నూతనోత్సాహం నెలకొంది.

ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేటు రంగంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాల సృష్టికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. పెట్టుబడులను భారీగా ఆకర్షించటం ద్వారా ఐదేళ్లలో మొత్తం 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారు.

# నాడు శ్రీకారం చుట్టిన చేతులతోనే... 31న వెలిగొండకు సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం

- నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలు విడుదల
- నిర్వాసితులకు మరో రూ.250 కోట్లు పరిహారం పంపిణీ
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి



అమరావతి (చైతన్యరథం): వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. 1996లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభించబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి తాగు నీరందుతుందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు ఫేజ్-1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్‌కు ప్రవహింపజేయబోతున్నామని ఆయన వివరించారు.

వెలిగొండ నిర్వాసితులకు సంబంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడియాతో మాట్లాడారు. వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండకు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు రూ.3 వేల కోట్లు పరిహారం అందజేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామానాయుడు హామీ ఇచ్చారు.

కాగా నాడు గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో వెలిగొండ పనులు పూర్తవ్వకుండా, జాతికి అంకితం చేసిన జగన్.. ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేశాడన్నారు. ఎల్ నినో వంటి క్లిష్ట సమయం లో నల్లమల సాగర్ కు 10.7 టీఎంసీ ల కృష్ణా జలాలను తీసుకొస్తున్నా మంటే చంద్రబాబు ముందుచూపుకి, దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్ లో వెలిగొండ నీళ్లతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతోందన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు పాల్గొన్నారు.

### ఏఎస్ఆర్ ఎయిర్‌పోర్టునుంచి

## రాజధానికి బయలుదేరిన సీఎం

విశాఖపట్నం (చైతన్య రథం): ఉత్తరాంధ్ర పర్యటన పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. శనివారం రాత్రి విశాఖ నుంచి రాజధానికి బయలు దేరారు. అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి ప్రయాణం సాగించారు. విశాఖలో బ్రిక్స్ సదస్సు పూర్తి చేసుకుని భోగాపురంలోని అల్లూరి ఎయిర్ పోర్ట్‌కు వెళ్లిన సిఎం.. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఇతర అధికారులతో కలిసి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు అధికారికంగా ప్రారంభమైన తరువాత తొలిసారి అక్కడనుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయాణం చేయడం విశేషం.



## మెగాస్టార్ చిరంజీవికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): ప్రముఖ చలనచిత్ర నటుడు, కేంద్ర మాజీ మంత్రి, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. “1978లో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగి ఎనలేని కీర్తి ప్రతిష్టలను, ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకుని మెగాస్టార్‌గా నిలిచారు. రక్తనిధి, నేత్ర నిధి ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుని సమాజంపట్ల తన బాధ్యతను నెరవేరుస్తున్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సినీ ప్రేక్షకులను మరింతగా అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని సీఎం చంద్రబాబు పోస్టులో పేర్కొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే బలం, అభివృద్ధే నా అజెండా

- అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీ నాయకులకు లేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- పాలకొల్లు పట్టణంలో రూ.7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో, ఆదర్శంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రెండేళ్లుగా కనీసం ఆదివారం కూడా సెలవు లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు వరుసగా గెలవడంతో పాటు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 70వేల మెజార్టీ ఇవ్వడం తనలో బాధ్యతను, అభివృద్ధి చేయాలనే పట్టుదలను మరింత పెంచిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో 7.35కోట్లతో పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం కూటమి నాయకులతో కలిసి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. బ్రాడీపేటలో రూ.50లక్షలతో తూర్పు కాపుల కళ్యాణ మండపం, రూ. 57 లక్షలతో ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల వెయిటింగ్ హాలు భవనం, ప్రహరీ గోడ, రూ.147లక్షలతో డిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అదనపు తరగతుల భవనం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రూ.35లక్షలతో సులభ టాయిలెట్ల కాంప్లెక్స్, రూ.2 కోట్లతో టిడ్కో గృహాల వద్ద నరసాపురం ప్రధానకాలపై వంతెన, బస్సు షెల్టర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.167 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు 1100 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చానని, కొన్ని ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రధానంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గురించి, జరుగుతున్న పనులు గురించి మాట్లాడే అర్హత ఐదేళ్ల పాటు అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని గొడ్డలి పార్టీ నాయకులకు లేదన్నారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందేలా ఆరోగ్యకరంగా, సుందరీకరణగా అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా ఈ రెండేళ్లలో సుమారు రూ9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా కోటి రూపాయలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడంతోపాటు సుందరీ కరణ, సిమెంట్ రోడ్డు, ఆయుష్ భవనం, డ్రైన్ నిర్మాణం, అధునాతన వైద్య పరికరాలు వంటి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల్లో భాగంగా 60 ట్రాక్టర్ల వరకు డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేసిన విషయం తన దృష్టికి రాగానే అధికారులు, ఏజెన్సీ పై మండిపడి వెంటనే తొలగించాలని ఆదేశించడంతోపాటు జరిగిన తప్పు ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు మంత్రి తెలిపారు.

తప్పు జరిగితే తానే సరిదిద్దుతానని, మరొకరు చెప్పవలసిన అవసరం లేదని అందులోనూ ఐదేళ్లు పదవులు అనుభవిస్తూ అభివృద్ధిని పట్టించుకోకుండా మొద్దు నిద్రపోయిన గొడ్డలి పార్టీ నాయకులకు ఆసుపత్రి పనుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఐదేళ్లలో కనీసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి రంగులు కూడా వేయలేకపోయారని తెలిపారు. తాను సీజనల్‌గా వచ్చి, ఓటు కోసం పనిచేసే వ్యక్తిని కాదని నిరంతరం అభివృద్ధే అజెండాగా పనిచేస్తుంటానని మంత్రి తెలిపారు. టిడ్కో గృహాల కాలనీవాసులకు ఉపయోగపడేలా నరసాపురం ప్రధాన కాలవపై మోడల్ వంతెనగా నిర్మించామన్నారు.

రాబోయే మూడేళ్లలోనూ ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తానన్నారు. ప్రజలు కూడా పనిచేసే ప్రభుత్వానికి, నాయకుడికి.. పనిచేయని పనికిమాలిన ప్రభుత్వానికి, నాయకుడికి తేడా గమనించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఏకపక్షంగా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌర్నాయుడు, ఉన్నమట్ల కబర్ధి, తుల రామలింగేశ్వరరావు, రియా, పెనుమచ్ఛ రాంబద్ర రాజు , జక్కంపూడి కుమార్, పొట్నూరి శ్రీనివాస్, మండాది అవినాష్, పీతల శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మండేల రాంప్రసాద్, చినిమిల్లి గణపతి, సురేష్, బేరం శ్రీరామచంద్రమూర్తి, జగ్గురోతు రాంబాబు, మల్లంపల్లి పకీర్ బాబు , విన్నకోట గోపి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు మాధురి, మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్, తోట నారాయణరావు, ఇరిగేషన్ డీఈ వెంకటనారాయణ, డాక్టర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజల మంత్రి రామానాయుడుకు ఘన స్వాగతం పలికారు.

చైతన్యరథం

# పారిశ్రామిక పెట్టుబడులకు పెద్దపీట

- పెట్టుబడిదారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- గ్రాన్యూల్స్ ఇండియా ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- మూలపేటలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తితో మంత్రిని కలిసిన సంస్థ ప్రతినిధులు
- అన్ని విధాలా సహకరిస్తామని స్వాగతం పలికిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేసి, స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. మూలపేట ప్రాంతంలో ఇప్పటికే కోరమాండల్ సంస్థ పరిశ్రమ స్థాపనకు ముందుకు రాగా, తాజాగా ప్రముఖ ఔషధ తయారీ సంస్థ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కూడా అదే ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపడం జిల్లాకు శుభపరిణామమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని మంత్రి కార్యాలయంలో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు శనివారం మంత్రి అచ్చెన్నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. మూలపేట ప్రాంతంలో తమ సంస్థను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్నట్లు మంత్రికి వివరించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీరు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భూ కేటాయింపులతోపాటు అవసరమైన మౌలిక వసతుల కల్పన, ఇతర ప్రభుత్వ అనుమతుల విషయంలో కూడా నిబంధనల మేరకు వేగంగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పారిశ్రామిక వేత్తలకు అవసరమైన అనుమతులు, సదుపాయాలను వేగంగా అందిస్తూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

గతంలో రాష్ట్రంపై పారిశ్రామికవేత్తల్లో ఏర్పడిన అనిశ్చితిని తొలగించి, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. నూతన పారిశ్రామిక విధానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.

మూలపేట ప్రాంతంలో కోరమాండల్‌తో పాటు గ్రాన్యూల్స్ ఇండియా వంటి సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతోపాటు జిల్లా సమగ్రాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు ఆశాభావం వ్యక్తంచేశారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరగడం, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందడం, మౌలిక వసతులు మెరుగుపడటం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.

మూలపేట ప్రాంతాన్ని భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందిన పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడులు–పరిశ్రమలు–ఉపాధి–అభివృద్ధి అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ జిల్లా ప్రజలకు మెరుగైన ఆర్థిక, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. మూలపేటలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యేలా పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం అందిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిని వేగవంతం చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ భారతీయ ఔషధ సంస్థ. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్, ఇంటర్మీడియేట్స్, ఫినిష్ డోసేజ్ ఉత్పత్తులను తయారు చేస్తూ దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఔషధాలను ఎగుమతి చేస్తోంది. ఇటువంటి ప్రతిష్ఠాత్మక సంస్థ జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం పారిశ్రామిక రంగానికి మరింత విశ్వాసాన్ని కల్పిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

---

### 75 లక్షల ఇళ్ల మైలురాయి దాటిన

## 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 27వ రోజు విజయవంతంగా కార్యక్రమం
- 2,57,000 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- మొత్తమ్మీద 76.87 లక్షల ఇళ్ల సందర్శన
- ప్రజా భాగస్వామ్యంతో మరింత విస్తృతం



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు.. ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం – 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 27వ రోజు శనివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. 27వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,57,000 ఇళ్లను టీడీపీ నాయకులు,కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం 76.87 లక్షల ఇళ్లను పార్టీ శ్రేణులు సందర్శించారు. 75 లక్షల ఇళ్ల మైలురాయిని అధిగమించి, ప్రజల గడపగడపకు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం మరింత వేగంగా విస్తరిస్తోంది. టీడీపీ నాయకులు, శ్రేణులు ప్రతీ గడపకు వెళ్లి ప్రతీ కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ.. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ఆయాకుటుంబాలకు తెలియ జేస్తున్నారు.అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాల ను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తుండటం తో 'ఇంటింటికీ తెలుగుదేశం'కార్యక్రమం మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు కూడా పెద్దఎత్తున భాగస్వామ్యమవుతున్నారు.

## జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు... అడుగు వేస్తే అరాచకం

- మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ నిరాధార ఆరోపణలు
- కోర్టుకు ఒక్క ఆధారాన్ని కూడా సమర్పించలేకపోయారు
- ఏపీపీఎస్సీపై హైకోర్టు నియమించిన సిట్ నివేదికపై బహిరంగ చర్చకు జగన్ బ్యాచ్ సిద్ధమా?
- మూల్యాంకనంలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన
- నిబంధనలకు విరుద్ధంగా జవాబుపత్రాల్లో వైట్నర్‌తో మార్పులు
- యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన
- గృహ నిర్మాణ, ఐఅండ్‌పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి (చైతన్యరథం): గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు... అడుగు వేస్తే అరాచకమని గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించిన ఘోరాలను కప్పిపుచ్చుకోవడానికే, నేడు అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు వివేకా గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించినట్లే, నేడు ఏపీపీఎస్సీ స్కామ్‌ను డీఎస్సీతో పోల్చాలని చూడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. హైకోర్టు సైతం ఏపీపీఎస్సీ అవకతవకలపై మొట్టికాయలు వేసి సిట్ ఏర్పాటుపై మార్గదర్శకాలు ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ విషయంలో మాత్రం వైసీపీ వేయించిన 300 కేసుల్లో కుట్రకోణం దాగి ఉందని న్యాయస్థానమే స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

యువత భవిష్యత్తును నిర్ణయించే ఏపీపీఎస్సీ గ్రూప్–1 పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ అగ్రిగోల్డ్ రిసార్ట్‌కు తరలించి తమకు అనుకూలమైన వ్యక్తులతో మూల్యాంకనం చేయించారని మంత్రి ఆరోపించారు. చైర్మన్ ఆమోదం లేకుండా, ఎటువంటి ప్రామాణిక నిబంధనలు పాటించకుండా చేపట్టిన డిజిటల్ మూల్యాంకనంలో ప్లంబర్లు, కార్పెంటర్లు, రోజువారీ కూలీలు, పరీక్ష రాసిన వారి కుటుంబ సభ్యులతోనే పేపర్లు దిద్దించినట్లు హైకోర్టు నియమించిన 'సిట్' నివేదికలోనే బట్టబయలైందన్నారు. నోటిఫికేషన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓఎంఆర్ షీట్లలో, జవాబు పత్రాల్లో విచ్చలవిడిగా వైట్నర్ వాడటం, డూప్లికేట్ ఓఎంఆర్ షీట్లను సృష్టించడం ద్వారా అర్హులైన పేద విద్యార్థుల నోట్లో మట్టి కొట్టారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఏపీపీఎస్సీ నిబంధనల ప్రకారం సెక్రటరీ లేదా కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా, రూల్స్ మార్చినా తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గవర్నర్ ఆమోదం పొందాల్సి ఉంటుందని, అయితే ఆ ప్రక్రియలను తుంగలో తొక్కి తమకు బంట్రోతులా పనిచేసే ఐపీఎస్ అధికారి కనుసన్నల్లోనే వ్యవహారాలు నడిపించారని ధ్వజమెత్తారు. సిట్, సీఎఫ్ఎస్ఎల్ ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఎంపికైన 165 మంది అభ్యర్థుల పత్రాలను పరిశీలిస్తే 95 శాతం పేపర్లలో తీవ్రమైన అవకతవకలు బయటపడ్డాయని పార్థసారథి వివరించారు. 89 పత్రాల్లో ఎగ్జామినర్ సంతకాలు సరిపోలకపోవడం, దిద్దిన వారి వివరాలు లేకపోవడం వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు, బటన్ నొక్కుడు ముసుగులో విద్యా వ్యవస్థను, రాజ్యాంగబద్ధ సంస్థలను నాశనం చేసి, తమ వారి కోసం గ్రూప్–1 పోస్టులను అమ్ముకున్న పాపం వైసీపీదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ నివేదికపై యువత సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని జగన్‌కు సవాల్ విసిరారు.

తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి 16,347 మందికి టీచర్ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. పెట్టుబడులు తెచ్చి ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తూ, ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

గతంలో లోక్‌సత్తా నుంచి జయప్రకాష్ నారాయణ, బీజేపీ తరఫున కిషన్ రెడ్డి ఒక్కరే ఉన్నా శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. 11 మంది ఎమ్మెల్యేలు, 40 శాతం ఓట్లు వచ్చాయని చెప్పుకునే జగన్, ఐదేళ్ల పాలనలోని పాపాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతో అసెంబ్లీ సమావేశాలకు రాకుండా పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. శాసనమండలిలో రాష్ట్ర రైతాంగాన్ని అతలాకుతలం చేస్తున్న ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై చర్చ జరగకుండా అడ్డుకుని, డిప్యూటీ చైర్మన్ ఎన్నిక కోసం మాత్రమే మండలిని వాడుకున్నారని విమర్శించారు. అధికారాన్ని స్వార్థం కోసం వినియోగించుకోవడమే వైసీపీ విధానమని, కూటమి ప్రభుత్వం మాత్రం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తోందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

**ఒక రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్య. బలమైన విద్యా వ్యవస్థ ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది... యువతకు అవకాశాలు విస్తరిస్తాయి... రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడగలుగుతుంది. ఈ ఆలోచనతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టికి అనుగుణంగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో గత రెండేళ్లుగా ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో సమగ్ర సంస్కరణలు అమలవుతున్నాయి. ఈ మార్పులు కేవలం కొత్త పథకాలు ప్రారంభించడం వరకే పరిమితం కాలేదు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధ్యాయ వ్యవస్థ, గ్రంథాలయాలు, పరిశోధన, ఉపాధి అనుసంధానం వరకు మొత్తం విద్యా వ్యవస్థను పునర్నిర్మించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది.**



# నాణ్యమైన విద్య... నైపుణ్య శిక్షణ



## ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో నవ యుగం ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మంత్రి లోకేష్ కార్యదీక్షతో విద్యా వ్యవస్థకు పునర్వైభవం

విద్యార్థుల సంఖ్యను కృత్రిమంగా పెంచి చూపించడం కాకుండా నిజంగా చదువుతున్న విద్యార్థుల వివరాలను గుర్తించి విద్యా ప్రణాళిక రూపొందించడం ఈ ప్రభుత్వ తొలి నిర్ణయంగా నిలిచింది. డూప్లికేట్ నమోదులు, వలస వెళ్లిన విద్యార్థుల వివరాలు, పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల నమోదులను పరిశీలించి సరిచేశారు. ప్రతి విద్యార్థికీ ప్రత్యేక విద్యా గుర్తింపు కల్పించే అపార్ నమోదును వేగవంతం చేశారు. దీనివల్ల ఉపాధ్యాయుల నియామకం, పాఠ్య పుస్తకాల పంపిణీ, సంక్షేమ పథకాల అమలు మరింత కచ్చితత్వంతో జరుగుతోంది.

### చిన్ననాటి నుంచే బలమైన పునాది

చదవడం, రాయడం, గణితం చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులకు అభ్యాస సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. చదువులో వెనుకబడిన పిల్లల కోసం ప్రత్యేక బోధనా కార్యక్రమాలు చేపట్టారు. వేలాది మంది ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి పునాది విద్యను మరింత బలోపేతం చేశారు. విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నాడో గుర్తించి అదే స్థాయికి అనుగుణంగా బోధించే విధానాన్ని అమలు చేయడంతో భాషా, గణిత సామర్థ్యాల్లో గణనీయమైన మెరుగుదల నమోదైంది.

### పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు కొత్త రూపు

గతంలో అమలైన విధానాలతో ఏర్పడిన ఇబ్బందులను ప్రభుత్వం సరిదిద్దింది. అదనంగా వందలాది ఉన్నత పాఠశాలలను వ్యవస్థలోకి తీసుకొచ్చింది. ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు ఉండేలా వేలాది నమూనా ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసింది. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ వేలాది పనులను పూర్తి చేసింది. శాస్త్ర ప్రయోగశాలలు, గణిత అభ్యాస సామగ్రి, జిల్లా విజ్ఞాన కేంద్రాలను పునరుద్ధరించింది.

### మెగా డీఎస్సీతో ఉపాధ్యాయుల భర్తీ

విద్యా రంగంలో అత్యంత కీలకమైన నిర్ణయంగా మెగా డీఎస్సీ నిలిచింది. సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించింది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆధునిక బోధనా విధానాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులను పూర్తిగా పారదర్శకమైన వెబ్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించారు.

### సామర్థ్యాల ఆధారంగా విద్య

విద్యార్థులు కేవలం పరీక్షల్లో మార్కులు సాధించడం కాకుండా జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్న లక్ష్యంతో పాఠ్యాంశాల్లో మార్పులు చేశారు. ద్విభాషా పాఠ్య పుస్తకాలు, దశలవారీ మూల్యాంకనం, సమగ్ర ప్రగతి నివేదికలు, సామర్థ్య ఆధారిత పరీక్షలు ప్రవేశపెట్టారు. కృత్రిమ మేధస్సు, పర్యావరణ పరిరక్షణ, వృత్తి విద్య, విలువల విద్య వంటి అంశాలను పాఠ్యాంశాల్లో చేర్చారు.

### ప్రతి విద్యార్థికీ వ్యక్తిగత అభ్యాసం

డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ వేలాది విద్యా వీడియోలను రూపొందించారు. విద్యార్థి ఏ అంశంలో వెనుకబడి ఉన్నాడో వెంటనే గుర్తించి ప్రత్యేక బోధన అందించే విధానాన్ని అమలు చేశారు. వేలాది పాఠశాలల్లో వ్యక్తిగత అభ్యాస విధానాన్ని ప్రారంభించి లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించారు. విద్యా ధ్రువపత్రాలను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు సౌలభ్యం కల్పించారు.

### ప్రతి బిడ్డ చదువుకు భరోసా

కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి విద్యార్థికీ ఆర్థిక సహాయం అందించేలా "తల్లికి వందనం" కార్యక్రమాన్ని అమలు చేశారు. విద్యార్థి మిత్ర కిట్ల ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు, దుస్తులు, ఇతర అవసరమైన సామగ్రిని అందించారు. నాణ్యతను పెంచుతూ ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం ద్వారా ప్రజా ధనాన్ని ఆదా చేశారు.



### పోషకాహారానికి ప్రాధాన్యం

మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత విస్తరించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా అందు బాటులోకి తీసుకొచ్చారు. పోషకాహారంతో కూడిన ఆహారం, పరిశుభ్రమైన వంటశాలలు, నాణ్యత పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు.

### బాలికల భద్రత-దివ్యాంగులకు తోడ్పాటు

బాలికల వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు. ఆత్మరక్షణ శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, చికిత్స, సహాయక పరికరాలు, ఇంటి వద్ద విద్య అందించే విధానాన్ని మరింత బలోపేతం చేశారు.

### వృత్తి విద్యకు కొత్త ఊపు

పాఠశాల దశ నుంచే వృత్తి విద్యను విస్తరించారు. వేలాది ప్రయోగశాలలు, ఆధునిక పరికరాలు, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణ ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచుతున్నారు. ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల సందర్శనలు, వృత్తి మార్గదర్శక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

### తల్లిదండ్రుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం

విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించారు. కోట్లాది మంది పాల్గొని ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించడం విశేషం.

### ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనపు బోధన, ప్రత్యేక అధ్యయన సమయం, వెనుకబడిన విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రశ్నపత్రాల ప్రమాణీకరణ, నిరంతర మూల్యాంకనం, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ వంటి కార్యక్రమాలు అమలు చేయడంతో ప్రభుత్వ కళాశాలలపై విద్యార్థుల విశ్వాసం పెరిగింది.

### ఉన్నత విద్యలో పరిపాలనా సంస్కరణలు

ఉన్నత విద్య నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ప్రత్యేక పరిపాలనా వ్యవస్థలను ఏర్పాటు చేశారు. పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను ఒకే దిశలో తీసుకెళ్లే విధంగా సంస్కరణలు చేపట్టారు. నాణ్యమైన ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుకూల విధానాలను అమలు చేశారు.

### ఆవిష్కరణలకు కొత్త వేదిక

అమరావతిని విద్య, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రతన్ టాటా ఆవిష్కరణ కేంద్రం, క్వాంటం వ్యాలీ వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాలను విద్యతో అనుసంధానం చేసి యువతను ప్రపంచ పోటీకి సిద్ధం చేస్తున్నారు.




### నైపుణ్యం నుంచి ఉపాధి వరకు

శిక్షణ, పరిశ్రమలు, ఉద్యోగదాతలు, ఉద్యోగార్థులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే 'నైపుణ్యం' వేదికను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ మేళాలు నిర్వహించి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు.

### పాలిటెక్నిక్‌లు, ఐటీఐల్లో ఉపాధి విప్లవం

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరిగాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చడం వల్ల క్యాంపస్ నియామకాల శాతం రికార్డు స్థాయికి చేరింది. ఐటీఐల్లో ఆధునిక శిక్షణ, విదేశీ భాషల బోధన, కృత్రిమ మేధ ప్రయోగశాలలు ఏర్పాటు చేసి దేశీయ, విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించారు.

### గ్రంథాలయాలకు పునరుజ్జీవం

ప్రజా గ్రంథాలయాలను ఆధునిక డిజిటల్ జ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ-గ్రంథాలయ సేవలు, డిజిటల్ సభ్యత్వం, అరుదైన గ్రంథాల డిజిటలీకరణ, పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలుగా గ్రంథాలయాలను తీర్చిదిద్దుతున్నారు.

### తెలుగు భాష-చరిత్ర పరిరక్షణ

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చారిత్రక పత్రాల సంరక్షణ, డిజిటలీకరణ, ఆధునిక రాష్ట్ర ఆర్కైవ్స్ నిర్మాణం, ప్రపంచవ్యాప్తంగా తెలుగు నేర్చుకునే వారికి డిజిటల్ విద్యా వనరులు అందించే కార్యక్రమాలు చేపట్టారు.

### సాంకేతికతతో విద్యా నిర్వహణ

LEAP
Learning Excellence in Andhra Pradesh

విద్యా శాఖలో విడివిడిగా పనిచేస్తున్న డిజిటల్ వ్యవస్థలను 'లీప్' వేదిక కింద సమన్వయం చేశారు. విద్యార్థుల హాజరు, అభ్యాస స్థాయి, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల స్థితి, నిధుల వినియోగం వంటి అంశాలను ఒకే వేదికపై పరిశీలించే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. గ్రామ స్థాయి వరకు పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు 2,809 పాఠశాల సముదాయాలను ఏర్పాటుచేసి స్థానిక స్థాయిలో విద్యా నిర్వహణకు బలమైన వ్యవస్థను నిర్మించారు.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



## ప్రజల ఆశీర్వాదమే బలం... పాలకొల్లు అభివృద్ధియే నా అజెండా-మంత్రి నిమ్మల

**●పాలకొల్లు పట్టణంలో రూ 7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా నియోజకవర్గంను అభివృద్ధిలో, ఆదర్శంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఈ రెండేళ్లు సెలవు ఆదివారం అని లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు వరుసగా గెలవడంతోపాటు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 70 వేల మెజార్టీ ఇవ్వడంతో నాలో బాధ్యత, మరింత అభివృద్ధి చేయాలనే పట్టుదల పెరిగిందన్నారు. పాలకొల్లు పట్టణంలో 7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సంబంధించి బ్రాడీపేట లో రూ 50 లక్షలతో తూర్పు కాపుల కళ్యాణ మండపం, రూ 57 లక్షలతో ఏ ఎస్ ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల వెయిటింగ్ హాలు భవనం, ప్రహరీ గోడ, రూ 147 లక్షలతో డిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో అదనపు తరగతుల భవనం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రూ 35 లక్షలతో సులభ టాయిలెట్ల కాంప్లెక్స్, రూ రెండు కోట్లతో టిడ్కో గృహాల వద్ద నరసాపురం ప్రధానకాలపై వంతెన, బస్సు షెల్టర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 167 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలను కూటమి నాయకులతో కలిసి ఆయన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు 1100 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చానని, కొన్ని ఇప్పటికీ పూర్తి కాగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రధానంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గురించి, జరుగుతున్న పనులు గురించి మాట్లాడే అర్హత గత ఐదేళ్లు అభివృద్ధిని పట్టించుకోలేని గొడ్డలి పార్టీ నాయకులకు లేదన్నారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో రోగులకు వైద్య సేవలు అందేలా ఆరోగ్యకరంగా, సుందరీకరణగా అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా ఈ రెండేళ్లలో సుమారు 9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా కోటి రూపాయలతో డయాలసిస్ ఏర్పాటు చేయడంతో పాటు సుందరీ కరణ, సిమెంట్ రోడ్డు, ఆయుష్ భవనం, డ్రైన్ నిర్మాణం, అధునాతన వైద్య పరికరాలు వంటి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల్లో భాగంగా అధ్వానంగా మురికి కూపంగా ఉన్న ఖాళీ స్థల కూడికలకు సంబంధించి 60 ట్రాక్టర్ల వరకు డంపింగ్ యార్డ్ లో చెత్తను వేసిన విషయం నా దృష్టికి రాగానే అధికారులు, ఏజెన్సీ పై మండిపడి వెంటనే తొలగించాలని ఆదేశించడంతోపాటు జరిగిన తప్పు ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు మంత్రి తెలిపారు.

## తాగునీటి యద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం : మంత్రి పి.నారాయణ

**●పరిశ్రమలకు నీటిని అందించేలా రూ.1500 కోట్లతో మురికినీటి శుద్ధి కేంద్రాల అభివృద్ధి**



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు తగ్గిపోవటంతో పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య నెలకుందని, దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం నిరంతరం సమీక్షిస్తున్నారని, దీంతో తాగునీటి యద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పట్టణ పురపాలకశాఖ మంత్రి శ్రీ పి.నారాయణ అన్నారు. విశాఖలోని వీఎంఆర్‌డీఏ కార్యాలయం సమావేశ మందిరంలో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, అనకాపల్లి ఎం.పి. సిఎం రమేష్, జీవీఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, పంచకర్ల రమేష్‌బాబు, కొణతాల రామకృష్ణ తదితరులతో ఆయన సమావేశమయ్యారు. జీవీఎంసీ పరిధిలోని మౌలిక సదుపాయాలకల్పన విషయాలపై సమీక్షించారు. రహదారులు, కాలువల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, రహదారులపై విభాగినుల అభివృద్ధి, తాగునీటి యద్దడి నివారణకు తీసుకున్న చర్యలపై ఆయన సమీక్షించారు. వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, సీఎస్‌సి ప్రభాకర్, వీఎంఆర్‌డీఏ సిఈఓ వినయ్‌కుమార్, జీవీఎంసీ సిఈ సత్యనారాయణ రాజు, వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోని మౌళిక సదుపాయాల కల్పనపై ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగానే ప్రతీ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై చర్చించామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాల్టీల్లోను ఉన్న తాగునీటి యద్దడి నివారణకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇటీవల విశాఖలో కూడా ఈ సమస్య రావటంతో శాశ్వత పరిష్కారం కోసం చర్చించటం జరిగిందన్నారు. ఇందుకోసం రూ.1000 కోట్లతో పైపులైన్ల నిర్మాణం, తాగునీటి సంరక్షణ వంటి వాటివితో పాటు ఈ ప్రతీ ఇంటికి 135 లీటర్ల నీటిని అందించవచ్చన్నారు. అదేవిధంగా ఈ నెలాఖరిగానీ, వచ్చే నెలలో పోలవరం లెఫ్ట్‌కెనాల్ నుంచి పురుషోత్తమపురం వద్ద లిఫ్ట్ ద్వారా విశాఖకు 1800 క్యూసెక్కుల నీరు వస్తుందని, తద్వారాచాలా వరకు తాగునీటి సమస్య తగ్గుతుందన్నారు. అలానే వచ్చిన నీటిని నిల్వ చేసేందుకు వీలుగా పలు రిజర్వాయర్లకు మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. అలానే పరిశ్రమలకు నీటిని అందించేందుకు వీలుగా మురికినీటి శు ద్ధికేంద్రాలను రూ.1500 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. అలానేనగరంలోని పలు ఎస్‌టిపిలను అనుసంధానం చేసి, ఆయా ఎస్‌టిపీల్లో శుద్ధి చేసిన నీటిని ఒక చోట చేర్చి వాటిని పరిశ్రమలకు అందించనున్నామని, ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రహదారుల అభివృద్ధి, అంసపూర్తిగా ఉన్న రహదారుల నిర్మాణం వంటివి చేపట్టనున్నామని, కాలువల నిర్మాణం, అన్ని ప్రాంతాల్లోను వీధి దీపాలను ఏర్పాటుకు రూ.14 కోట్లతో స్థంభాలను సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



విశాఖపట్నం తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గంలోని 12వ వార్డు పరిధిలోని టీడీపీ సీనియర్ కార్యకర్త రేపాక బసవ దేముళ్ళ కుమార్తె, రేపాక పద్మావతి వివాహానికి రూ.1.25 లక్షల ఆర్థిక సాయం అందించారు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించేలా ఆర్థిక సాయం చేయడం జరిగిందని, అడిగిన వెంటనే సాయం అందించిన పార్టీ నాయకులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి నాయకుడికిపై ఉందని, ఎన్ని ఇబ్బందులు వచ్చిన నమ్ముకున్న పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, సెక్రటరీ పోతినా భరత్... నాయకులు కొత్తలి గోపాల్, లాయర్ కృష్ణా, పరదేశి ఆనంద్, దువ్వి తాతరావు, గోపల్లి రామకృష్ణ, రాపర్తి గణపతి, బిసపు కనక రాజు, వానపల్లి గణేష్, సర్వసిద్ధి గోపి, బండారు శంకరరావు, రావి శ్రీను, నమ్మి గణేష్, పామేటి జగదీష్, అరిటి కట్ల రాజు,ఇల్లా లక్ష్మి, గుమ్మా విజయ, కృష్ణవేణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక భరోసా

**● బాధితురాలికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



పాతపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు గ్రామానికి చెందిన ముందూరు ప్రకాష్‌రావు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఆయన భార్య ముందూరు జానకికి రూ.5 లక్షల ప్రమాద బీమా పత్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం అందజేశారు. కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకం.. కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తన కార్యకర్తలు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి పార్టీ తరపున అందుతున్న ప్రమాద బీమా ఆర్థికంగా కొంతమేర భరోసా కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా వారికి అండగా నిలిచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కులతో పాటు నైతిక విలువలే విద్యార్థుల భవితకు పునాది : ఎమ్మెల్యే గణబాబు

**● ఘనంగా మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు**



విశాఖ పశ్చిమ (చైతన్యరథం): మహిళా సాధికారత సాధించినప్పుడే సమాజం, దేశం పురోగమిస్తాయని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. మల్కాపురంలోని ప్రతిష్ఠాత్మక సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన 'గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్' (స్వర్ణోత్సవ వేడుకలు) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ విద్యార్థినులను, కళాశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గత 50 ఏళ్లుగా నాణ్యమైన విద్య, సేవాభావం, నైతిక విలువలతో మహిళలను తీర్చిదిద్దుతున్న సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల కృషి అభినందనీయమన్నారు. మార్కులతో పాటు వ్యక్తిత్వ నిర్మాణం "మార్కులు కెరీర్‌ను ఇస్తే, విలువలు జీవితానికి అర్థాన్ని ఇస్తాయి. విద్య జ్ఞానాన్ని ఇస్తే, ఉన్నత వ్యక్తిత్వం గౌరవాన్ని తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసమే మహిళా శక్తి: మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా, తమను తాము బలంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. వైఫల్యాలకు భయపడకుండా వాటిని విజయానికి తొలిమెట్లుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, సమయపాలన, దయాగుణం మరియు నాయకత్వ లక్షణాలను అందించడంలో మిషనరీ సంస్థలు ముందుంటాయని, తన విద్యాభ్యాసం కూడా ఇలాంటి వాతావరణంలోనే సాగిందని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుపీరియర్ జనరల్ రెవ్. సిస్టర్ పౌలిన్ అగస్టిన్, రెవ్. సిస్టర్ షాలిని, కాలేజీ ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సిస్టర్ క్యాథరిన్, డీఈఓ శ్రీమతి పి. ఉమారాణి, ఆర్ఐవో పి.మురళీధర్, అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థినులు, విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మనందరి బాధ్యత

**● 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు**



నరసన్నపేట (చైతన్యరథం): ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మనందరి బాధ్యత అని నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. పరిశుభ్రత అనేది కేవలం ఒకరోజు చేసే పని కాదని, అది నిరంతరం సాగే ఒక ఉద్యమని, గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమై ప్రజలు ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పోలాకి మండలం మబగాం గ్రామంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులందరూ భాగస్వాములై తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## రూ.53 కోట్లతో భారీ మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

● రెవెన్యూ జనరేటింగ్ హబ్‌గా రాజమహేంద్రవరం రూపాంతరం చెందుతుంది

●ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎన్నికల సమయంలో రాజమహేంద్రవరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మొత్తం రూ.53 కోట్లతో మూడు దశల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వీఎల్ పురం పాత లారీ స్టాండ్ వద్ద కేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఆరీనా-2) పనులు అనుకున్న టైమ్‌లైన్ కంటే వేగంగా సాగుతున్నాయని చెప్పారు. డిసెంబర్ నాటికి 80 శాతం పనులు పూర్తి చేసి, వచ్చే ఫిబ్రవరిలో ఆరీనా-2ను ప్రారంభించే అవకాశం ఉందని వెల్లడించారు. వీఎల్ పురం పాత లారీ స్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఆరీనా-2) నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ఎంపీ దగ్గుబాటి కీలక సహకారం**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో కేలో ఇండియా నిధుల ద్వారా ఆరీనా-2 నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. తాను, అధికారులు ఎప్పటికప్పుడు పనులను సమీక్షిస్తున్నామని, ప్రస్తుతం పనుల పురోగతి సంతృప్తికరంగా ఉందన్నారు. తాము నిర్ణయించుకున్న టైమ్‌లైన్ కంటే కూడా వేగంగా పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. సమీక్ష సందర్భంగా కాంట్రాక్టర్ డిసెంబర్ నాటికి 80 శాతం పనులు పూర్తయ్యే అవకాశం ఉందని, ఫిబ్రవరి నాటికి ఆరీనా-2ను ప్రారంభించవచ్చని చెప్పడం శుభవార్తగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు సాకారంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీలక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె సహకారంతో కేంద్ర ప్రభుత్వం నుంచి కేలో ఇండియా నిధులు తీసుకువచ్చి పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆరీనా-2తో పాటు మరో రెండు దశల్లో కూడా పనులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రూ.28 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించనున్న ఆరీనా-1 ప్రస్తుతం టెండర్ దశలో ఉందన్నారు. బహుశా సెప్టెంబర్ చివరి నాటికి టెండర్లు ఓపెన్ అయ్యి కాంట్రాక్టర్‌ను కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. ఆరీనా-2తో పాటు ఆరీనా-1 పనులను సమాంతరంగా చేపడితే 8 నుంచి 9 నెలల్లో పూర్తి చేసుకునే అవకాశం ఉందని చెప్పారు.

**నాణ్యతలో రాజీ లేదు**

అలాగే మూడో దశలో ఆరీనా-3 నిర్మాణానికి కేలో ఇండియా ద్వారా రూ.10 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం వద్ద మంజూరు దశలో ఉన్నాయని తెలిపారు. ఈ నిధుల మంజూరు కోసం ఎంపీ పురందేశ్వరి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కేలో ఇండియా నుంచి ఆరీనా-3కు నిధులు మంజూరైతే మూడు దశలను కలిపి మొత్తం రూ.53 కోట్లతో నగరంలో భారీ మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లలో ఇది అతి పెద్దదిగా నిలిచే అవకాశం ఉందని, ఇంత భారీ స్థాయిలో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రాజమహేంద్రవరంలో నిర్మాణం కావడం నగర ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఒక శాసనసభ్యుడిగా తాను ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటుండగా, పార్లమెంట్ సభ్యురాలిగా ఎంపీ పురందేశ్వరి అందిస్తున్న సహకారంతో నగర ప్రజల చిరకాల కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోందని తెలిపారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకూడదని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

## పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : విక్కుర్తి



అవనిగడ్డ (చైతన్యరథం): పేద, సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం అవనిగడ్డలోని అన్న క్యాంటీన్‌ను ఆయన సందర్శించి, అక్కడ భోజనం చేస్తున్న ప్రజలను పలకరించారు.క్యాంటీన్‌లో అందుతున్న ఆహారం నాణ్యత, సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన సంక్షేమమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ఎంతో గొప్ప కార్యక్రమని పేర్కొన్నారు.రోజువారీ కూలీలు, కార్మికులు, చిరుద్యోగులు, పేద కుటుంబాలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అన్న క్యాంటీన్ సేవలను పేదలకు మరింత అందుబాటులో ఉండేలా మెరుగ్గా కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ఉత్తరాంధ్రలో మోస్తరు వర్షాలు : ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం పలు జిల్లాలలో వర్షం కురవనుంది. ఆదివారం రోజున విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు బంగాళాఖాతంలో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో.. ఆదివారం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు ఏపీలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. ఉరుములతో కూడిన జల్లులు కురిసేందుకు అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముందని తెలిపారు.

## స్వచ్ఛతపై ప్రజలకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అవగాహన



కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు శివానంద మున్సిపల్ పార్క్‌లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా పార్క్‌లో శుభ్రత కార్యక్రమంలో పాల్గొని, చెత్తను తొలగిస్తూ శ్రమదానం చేశారు. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు, పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటి చెప్పారు. “మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన సమాజం ఆరోగ్యంగా ఉంటుంది” అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వీధి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్వయంగా శ్రమదానం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, స్వచ్ఛ కొవ్వూరు, ఆరోగ్యకరమైన కొవ్వూరు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదు... ప్రతి గ్రామ అభివృద్ధే నా బాధ్యత

●నాగవరప్పాడులో ఇప్పటికే ఐదు రోడ్లు పూర్తి చేశాం.. మరో మూడు రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యమని, స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఉంగుటూరు మండలం నాగవరప్పాడులో నాలుగో శనివారం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. రూ.13 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. 'రెండేళ్ల పాలన--సంక్షేమం--అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, నియోజకవర్గంలో తాను చేపట్టిన పనులను కరపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అభివృద్ధిలో రాజకీయాలకు తావివ్వబోనని స్పష్టం చేశారు. ఎక్కువ ఓట్లు, తక్కువ ఓట్లు వచ్చాయన్నది చూడకుండా స్థానిక శాసనసభ్యుడిగా ప్రతి గ్రామ అభివృద్ధిని తాను బాధ్యతగా తీసుకున్నానన్నారు. గ్రామంలో తాను పర్యటించినప్పుడు గ్రామస్తులు కోరిన రహదారి సమస్యలను పరిష్కరిస్తూ ఇప్పటికే ఐదు రోడ్లు నిర్మించామని, మరో మూడు రోడ్లను మండల పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి బోరు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వారం, పది రోజుల్లో బోరు, పంపు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్మశానం వద్ద నీటి సౌకర్యం కల్పించాలన్న విజ్ఞప్తిని జలజీవన్ మిషన్‌లో చేర్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## “2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం” ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయాలి

●పార్టీ శ్రేణులకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పిలుపు



వేమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో చేపట్టిన “2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం” ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యుల నక్కా ఆనందబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వేమూరులోని ఎన్టీఆర్ పురవేదికలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం (ఆగస్టు నెల పార్టీ షెడ్యూల్) నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, క్లస్టర్-యూనిట్-బూత్ ఇన్‌ఛార్జ్‌లు, అనుబంధ విభాగాల నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఇంటింటి ప్రచార కార్యక్రమ నిర్వహణపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రతి ఇంటి గడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక విధానం, సబ్సిడీ రుణాలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మత్స్యకార భరోసా, సూపర్ సిక్స్ హామీల అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను ఇంటింటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ పరిధిలో ప్రతిరోజూ కనీసం 30 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి పై టీడీపీ యాప్‌లో నమోదు చేయడంతో పాటు ఓటీపీతో ధృవీకరణ, జీపీఎస్ స్టెప్స్, ఫోటో అప్‌లోడ్ తదితర నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు.

# డయల్ యువర్ ఎంపీ కార్యక్రమానికి విశేష స్పందన

●ఒక గంటలలోనే 45 నుండి 50 కాల్స్ మాట్లాడి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎంపీ

●ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు కొత్త వేదిక ఏర్పాటు చేసుకున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో నందు డయల్ యువర్ ఎంపీ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సైతం పాల్గొన్నారు. కేవలం ఒక గంట వ్యవధిలోని 45 నుండి 50 ఫోన్ కాల్స్ మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం తెలియజేసి వారికి భరోసాని ఇచ్చారు కొన్ని సమస్యలపై తన కార్యాలయానికి వచ్చి కలవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ... విజయవాడ పార్లమెంట్‌లోని ఏడు నియోజకవర్గాల ప్రజలు సమస్యలు తెలుసుకునేందుకు ఇలాంటి ఒక మంచి వేదికను ఏర్పాటు చేసుకున్నామని సుమారుగా మారుమూల తండా ప్రాంతాల నుంచి కూడా కాల్స్ రావడంపై ఎంపీ చిన్ని హర్షం వ్యక్తం చేశారు. తనకు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని వారు పెట్టుకున్న నమ్మకానికి తాను ఎప్పుడు కృతజ్ఞుడనై ఉంటానని తెలియజేశారు. వచ్చిన అన్ని సమస్యల్లో కూడా ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు భూ సమస్యలు, పోలీస్ సమస్యలు కనెక్టివిటీ రోడ్స్ నీటి సమస్యలే ప్రధానంగా ఉన్నాయని వీటిని ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తప్పకుండా త్వరలోనే ఈ సమస్యలన్నీ పరిష్కరించే దిశగా కృషి చేసి మళ్లీ త్వరలోనే ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అసలు పరిష్కారం కోసం కొందరు ఎంపీతో మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిపై ఎంపిని అభినందించారు.

# రేపల్లె అంగన్వాడీ కేంద్రంలో మంత్రి ఆకస్మిక తనిఖీలు



రేపల్లె (చైతన్యరథం): పట్టణం 4వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యత, సురక్షిత తాగునీటి వసతి, పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు సమతుల్య పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. చిన్నారుల శారీరక ఎదుగుదల నమూనాలు, పోషకాహార పంపిణీ రికార్డులు మరియు కేంద్రంలోని మౌలిక వసతులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, సేవల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా నాణ్యమైన సేవలు అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి, అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారులు వికాసానికి, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం



పెడన (చైతన్యరథం): నియోజకవర్గంలోని తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పెడన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందిన అర్జీలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి, సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విధానాలు, ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కొంత సమయం పట్టవచ్చని, అయితే ప్రజల సమస్యలను తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలెవ్వరూ కంగారుపడొద్దు... ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది

●టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు (చైతన్యరథం): ఉయ్యూరు వార్డుల్లో, మండలంలోని ముదునూరు, కడవకొల్లు, బోళ్లపాడు గ్రామాలకు చెందిన కొంతమంది డయేరియా సమస్యలతో ఉయ్యూరు ప్రభుత్వ హాస్పిటల్లో చేరి వైద్యం చేయించుకుంటున్న వారిని ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో పాటు హాస్పిటల్‌కి వెళ్లి వై.వి.బి రాజేంద్రప్రసాద్ పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత మూడు రోజులుగా అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సన్నద్ధం చేస్తూ, బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉండాలని ఆదేశించామని, వాటర్ శాంపిల్స్ కూడా టెస్టింగ్ కోసం పంపించడం జరిగిందని, వీళ్ళందరు కూడా రకరకాల సమస్యలతో హాస్పటల్లో జాయిన్ అవడం జరిగిందని, ప్రభుత్వం బాధ్యతలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలో అడుగుపెట్టి తన కృషి, పట్టుదల, అంకితభావంతో దేశంలోని అత్యున్నత గౌరవాలలో ఒకటైన పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకునే స్థాయికి ఎదిగిన చిరంజీవి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఒక కుటుంబంలో పెద్ద కుమారుడు ఎలా బాధ్యతాయుతంగా ఉండాలో, జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఎలా ఉండాలో చిరంజీవి జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. కింద స్థాయి నుంచి పైకి వచ్చిన ఆయన ప్రయాణం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.

# ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

● నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే



జగ్గయ్యపేట (చైతన్యరథం) : వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చొరవతో నూతన గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులతో కలిసి వత్సవాయి గ్రామానికి వెళ్లి రాయల వెంకయ్య కుటుంబానికి నిర్మించనున్న నూతన ఇంటికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఇటీవల వత్సవాయి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పర్యటించిన సమయంలో రాయల వెంకయ్య, రేవతి దంపతుల కుమార్తె రాయల సుధ ఎమ్మెల్యేని కలిసి తమ కుటుంబ పరిస్థితిని వివరించింది. తమకు సొంత ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నామని, వర్షాలు కురిసినప్పుడు ఇంటి పైకప్పు నుంచి నీరు కారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, చదువుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని సుధ ఎమ్మెల్యేకి విన్నవించింది. చిన్నారి ప్రతిపాదనను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కుటుంబ పరిస్థితిని పూర్తిగా తెలుసుకొని, వారికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన బిల్డర్ మీసాల రాజా కూడా మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన కట్టుబడి పనులతో పాటు కూలీలను కూడా ఏర్పాటు చేసి తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల ఉండటం సహజమని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సమాజంలోని దాతలు, సేవా సంస్థలు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. రాయల వెంకయ్య కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులకు వైద్య పరీక్షలు అభినందనీయం

●ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు నసీర్, రామాంజనేయులు, జేసీ అశుతోష్ శ్రీ వాస్తవ

●రెవెన్యూ ఉద్యోగుల ఆరోగ్య భద్రతే లక్ష్యమన్న ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్



గుంటూరు (చైతన్యరథం): ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే రెవెన్యూ ఉద్యోగులు ప్రతినిత్యం ఒత్తిడికి గురవుతారని, అలాంటి ఉద్యోగులకు ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీస్ చైర్మన్ నసీర్ అన్నారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రావు ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడియంలో రెవెన్యూ ఉద్యోగులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు అన్ని డిపార్ట్ మెంట్ల కంటే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. రేషన్ కార్డుల నుంచి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు భూ రికార్డుల వ్యవహారాలను రెవెన్యూ ఉద్యోగులే చూస్తారని తెలిపారు. దీంతోపాటు ప్రోటోకాల్, విపత్తుల నిర్వహణ వంటి అంశాల్లో ముందుంటారని చెప్పారు. అలాంటి రెవెన్యూ కుటుంబాల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. దీనికి ప్రతి ఉద్యోగి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. హెల్త్ క్యాంపునకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరూ హాజరై పరీక్షలు చేయించుకున్నారని ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి ఎలాంటి లక్ష్యాలు వచ్చినా తొలుత రెవెన్యూ ఉద్యోగులు ముందు నిలుస్తారన్నారు. ఎన్నికల విధులతోపాటు రెవెన్యూ పనులతో సతమతమయ్యే ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. హెల్త్ క్యాంపునకు సహకారం అందించిన కలెక్టర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# మనవాలి, నెమళ్లపూడి బీటీ రోడ్డు ప్రారంభం

## పాల్గొన్న సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల జయశ్రీ



ఓజిలి (చైతన్యరథం): సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం మనవాలి గ్రామంలో పథకం కింద 144 లక్షలతో నిర్మించిన మనవాలి నెమళ్లపూడి బీటీ రోడ్డును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం ప్రారంభించారు. నాయుడుపేట వెంకటగిరి ప్రధాన రహదారి నుంచి మనవాలి గ్రామం మీదుగా నెమళ్లపూడి వరకు నిర్మించిన ఈ రహదారి ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నియోజకవర్గంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు తదితర అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. "గ్రామాల అభివృద్ధే నియోజకవర్గ అభివృద్ధికి పునాది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకొస్తూ, సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే నాని

చంద్రగిరి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్గొన్నారు. నియోజకవర్గాన్ని ప్రజా సమస్యలు లేని విధంగా తీర్చిదిద్దడానికి ఇది కూటమి ప్రభుత్వ ప్రయత్నం చేస్తోందన్నారు. తిరుపతి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను సావధానంగా విన్నారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి బాధితులకు సత్వర పరిష్కార మార్గం చూపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలి

## పార్టీ శ్రేణులకు దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు

దర్శి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం దర్శి నియోజకవర్గ స్థాయి సమావేశం దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి బుధవారం క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిల ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. స్థానిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి.. ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. లీ దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, దర్శి, తాళ్లూరు, కురిచేడు, ముండ్లమూరు మండలాల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, నియోజకవర్గంలోని క్లస్టర్ల ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ఇళ్ల స్థలాల మంజూరుతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశంల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజాస్వామ్యంలో శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలున్నా మీడియా పాత్ర కీలకమైనదన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా వాస్తవాలను ప్రజల ముందు ఉంచే బాధ్యత జర్నలిస్టులదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన సాగించినా, అధికారులు నిర్ణయాలు తీసుకున్నా ప్రజల్లోకి తీసుకెళ్లే వారధులు జర్నలిస్టులేనన్నారు. సమాచార శాఖ మంత్రిగా వ్యవహరించిన నాకు జర్నలిస్టులతో మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ఎప్పుడూ ముందుంటామని మాటిచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జర్నలిస్టులకు మండలాల వారీగా ఇళ్ల స్థలాలు అందజేస్తున్నామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జిల్లాలోనూ ఇప్పటి వరకు ప్లాట్లు పొందని వారికి న్యాయం చేసేలా కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 16 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్లు ఇస్తున్నారని ఇప్పుడే చెప్పారు.. మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతున్నారన్నారు. జర్నలిస్టులు తమకు ఉన్న తెలివితేటలతో సొంతంగా వ్యాపారాలు చేసుకుని బాగా రాణించే అవకాశం ఉందన్నారు. కానీ వారు జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకుని నిరంతరం సమాజం కోసం పనిచేయడం అభినందనీయమన్నారు. సమాజంలో అత్యంత దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న గిరిజనుల అభ్యున్నతి విషయంలో జర్నలిస్టులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. గిరిజనులతో పాటు దళితులు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, నష్టాలపైనా దృష్టి సారించాలన్నారు.



నగరి టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



కర్నూలు జిల్లా బనగానపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రలో భాగంగా చెత్త ఎత్తి వాహనంలో పడేస్తున్న మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

# సమష్టి కృషితో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధన




## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి

డోన్ (చైతన్యరథం) : పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ తమ కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆరోగ్య సమాజం కోసం కృషి

## పాల్గొన్న టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి

కల్లూరు అర్బన్ (చైతన్యరథం): 21వ వార్డు దిన్నెదేవరపాడు రోడ్డులోని మహాలక్ష్మి నగర్ పార్కులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కు పరిసరాలను ఉంచడంతో పాటు, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరిత కదిరి, స్వచ్ఛ కదిరి సాధనే లక్ష్యం

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కూడలి డివైడర్ల మధ్యలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ మొక్కలు నాటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కో మొక్క భవిష్యత్ తరాలకు మనం అందించే అమూల్యమైన కానుక అని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన కదిరి నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. "హరిత కదిరి స్వచ్ఛ కదిరి స్వర్ణాంధ్ర సాధనలో మనందరం భాగస్వాములం" అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు.



నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్ గిత్త జయసూర్య, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పగిడ్యాల మండలం నెహ్రునగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాయకులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు.



# కదిరిలో ఘనంగా జాబ్ మేళా

కదిరి (చైతన్యరథం): పట్టణంలోని వాల్మీకి స్కూల్ ప్రాంగణంలో వాల్మీకి విద్యా సంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాబ్ మేళాకు పెద్దఎత్తున హాజరైన యువతతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరికీ ఇలాంటి జాబ్ మేళాలు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. "యువతలో ప్రతిభకు కొదవ లేదు. సరైన అవకాశం, సరైన మార్గదర్శకత్వం లభిస్తే మంచి స్థాయికి ఎదగగలరు. ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కాకుండా, నైపుణ్యాలను పెంచుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి" అని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేసేలా ప్రతి ఒక్కరూ కష్టపడి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వహణకు కృషి చేసిన వాల్మీకి విద్యా సంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో యువత, విద్యా సంస్థల ప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# పచ్చదనం పరిశుభ్రత సాధించాలి

## రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధనరెడ్డి పిలుపు

బనగానపల్లె (చైతన్యరథం): పట్టణంలోని జీఎం టాకీస్ ఏరియాలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ పాల్గొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ అనుకూల వస్తువుల వినియోగం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రతి మూడో శనివారం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా 'పరిశుభ్రత పాటిద్దాం, కాలుష్యాన్ని నివారిద్దాం' అనే నినాదంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీలో పాల్గొన్నానని తెలిపారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరుతూ విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.






# భవిష్యత్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

## ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టండి: ఐటీ పారిశ్రామికవేత్తలకు ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పిలుపు

**న్యూజెర్సీ:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, టెక్నాలజీ రంగంలో తీసుకుంటున్న చర్యలు, అమరావతి అభివృద్ధి ప్రణాళికలను ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అమెరికాలోని ఐటీ పారిశ్రామికవేత్తలకు వివరించారు. న్యూజెర్సీలో ప్రవాసాంధ్ర ఐటీ పారిశ్రామికవేత్తలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలపై ఆయన చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో ఆధునిక టెక్నాలజీ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని తెలిపారు.

**క్వాంటం వ్యాలీ, సాంకేతిక రంగానికి ప్రాధాన్యత**

అమరావతిలో ప్రతిపాదిత 'క్వాంటం వ్యాలీ' ద్వారా క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో సరికొత్త అవకాశాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మోహనకృష్ణ వెల్లడించారు. హైదరాబాద్ ఐటీ రంగ అభివృద్ధిలో గతంలో చంద్రబాబునాయుడు పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. అదే అనుభవంతో అమరావతిలోనూ టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అత్యంత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలు, పటిష్టమైన మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడులకు అనుకూలమైన పారదర్శక విధానాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు.

అమెరికాలోని తెలుగు పారిశ్రామికవేత్తలు తమ అనుభవాన్ని, పెట్టుబడులను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంతో అనుసంధానం చేసుకోవాలని మోహనకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమల విస్తరణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, పెట్టుబడులు పెరగడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, టెక్నాలజీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతపై సమావేశంలో పాల్గొన్న ఐటీ పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి కనబరిచారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు, గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో భాగస్వామ్యాల ద్వారా కొత్త అవకాశాలు వస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు.

**వయో వృద్ధుడిపై కతార్ ఎయిర్‌వేస్ కేబిన్ క్రూ సభ్యురాలి**

# ఆప్యాయత

## సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు



**దోహా:** విమాన ప్రయాణంలో విధి నిర్వహణకే పరిమితం కాకుండా.. నడవడానికి ఇబ్బందిపడుతున్న ఒక వయోవృద్ధుడి పట్ల కతార్ ఎయిర్‌వేస్ కేబిన్ క్రూ సభ్యురాలు చూపించిన ఆప్యాయత, మానవత్వం సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందుతున్నాయి. షార్జా నుంచి దోహా వెళ్తున్న కతార్ ఎయిర్‌వేస్ విమానంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

విమానంలో నడవడానికి కష్టపడుతున్న వృద్ధుడిని కేబిన్ క్రూ సభ్యురాలు ఏయా చైడర్ ఎంతో ఓర్పుతో, చిరునవ్వుతో పరామర్శిస్తూ ఆయనకు ధైర్యాన్ని అందించారు. ప్రయాణం ఆయన సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ దృశ్యాన్ని తోటి ప్రయాణికుడు మహమ్మద్ అఫ్రీదిన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో రూపంలో పంచుకున్నారు. "కేవలం విధి నిర్వహణే కాదు.. మానవత్వం, దయ చూపించడమే నిజమైన సేవ. కతార్ ఎయిర్‌వేస్‌లో ఇలాంటి అద్భుతమైన సిబ్బంది ఉండటం ప్రశంసనీయం" అని అఫ్రీదిన్ పేర్కొన్నారు.

**నాకు తెలియకుండానే రికార్డు చేశారు: కేబిన్ క్రూ ఏయా చైడర్**

ఈ వీడియో వైరల్ కావడంపై కేబిన్ క్రూ సభ్యురాలు ఏయా చైడర్ స్పందించారు. "నేను వృద్ధుడికి సహాయం చేస్తున్న సమయంలో ఎవరో వీడియో తీస్తున్నారని నాకు తెలియదు. ఈ వీడియో చూశాక ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా భావించేలా చూడటమే నా బాధ్యత. ఇలాంటి మానవ సంబంధాలే నా ఉద్యోగాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తాయి" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. వీడియోను పంచుకున్న అఫ్రీదిన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**నెటిజన్ల ప్రశంసల జల్లు:**

ఈ వీడియోపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "ఇది నిజమైన ఆతిథ్యం", "చిన్న చిన్న దయ కలిగిన చర్యలు జీవితాంతం గుర్తుండిపోతాయి" అని కామెంట్లు చేస్తున్నారు. కర్తవ్యానికి మించి మానవత్వంతో వ్యవహరించిన సదరు ఉద్యోగిని పలువురు అభినందిస్తున్నారు.







# ప్రవాసుల సంక్షేమానికి ప్రాధాన్యం

## •కాన్సుల్ జనరల్ ఫహద్ సూరి •తబూక్‌లో భారతీయులతో భేటీ

**తబూక్ (సౌదీ అరేబియా):** సౌదీ అరేబియాలోని తబూక్ ప్రాంతంలో నివసిస్తున్న భారతీయులతో భారత కాన్సుల్ జనరల్ ఫహద్ సూరి సమావేశమయ్యారు. జెడ్డాలోని భారత కాన్సులేట్ చేపడుతున్న వెస్ట్రన్ రీజియన్ కమ్యూనిటీ అవుట్ రీచ్ కార్యక్రమాల్లో భాగంగా ఈ భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తబూక్‌లోని భారతీయుల సమస్యలు, కాన్సులర్ సేవలు, ప్రవాసుల సంక్షేమం, కమ్యూనిటీ భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. తబూక్ ప్రాంతం జెడ్డాలోని భారత కాన్సులేట్ పరిధిలోకి వస్తుంది. గల్ఫ్ దేశాల్లో ప్రవాస భారతీయుల జీవితం ఉద్యోగం చేసి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో మాత్రమే పరిమితం కాదు. పాస్‌పోర్ట్ సేవలు, పత్రాల అటెస్టేషన్, అత్యవసర సహాయం, కార్మిక సంక్షేమం, ఇతర కాన్సులర్ సేవలు వంటి అనేక అంశాల్లో భారత దౌత్య కార్యాలయాల సహాయం అవసరమవుతుంది.

ఈ నేపథ్యంలో ప్రధాన నగరాలకే పరిమితం కాకుండా దూర ప్రాంతాల్లో నివసిస్తున్న భారత కమ్యూనిటీతో అధికారులు నేరుగా సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశంలో కమ్యూనిటీ సభ్యులు తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు, అవసరాలను నేరుగా కాన్సుల్ జనరల్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కుటుంబాలకు దూరంగా విదేశాల్లో నివసిస్తున్న ప్రవాసులకు స్థానికంగా అందుబాటులో ఉండే కాన్సులర్ సహాయం ఎంత కీలకమో ఈ సమావేశం మరోసారి చాటిచెప్పింది. భారతీయుల సంక్షేమంతో పాటు సౌదీ అరేబియాలో స్థానిక సమాజ అభివృద్ధిలో ప్రవాస భారతీయులు అందిస్తున్న సహకారం, వారి కమ్యూనిటీ భాగస్వామ్యంపై కూడా చర్చ జరిగింది. ఈ భేటీ కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాలేదు. భారతీయ కమ్యూనిటీ సభ్యులతో పాటు చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విదేశాల్లో పెరుగుతున్న భారతీయ పిల్లలకు తమ భాష, సంగీతం, కళలు, సంప్రదాయాలతో అనుబంధాన్ని కొనసాగించడం ముఖ్యమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.





చైతన్యరథం



# యూపీ రాజకీయ నేతల భద్రత కట్టుదిట్టం

## సీఎం యోగీ, ఎస్పీ అధినేత అఖిలేష్, మాయావతి సహా 52 మందికి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు



ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల భద్రతను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతితో సహా మొత్తం 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు భద్రతా ఏర్పాట్లలో భాగంగానే ఈ చర్య చేపట్టినట్లు తెలిపింది. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు అందుకున్న వారిలో యోగి ఆదిత్యనాథ్, అఖిలేష్ యాదవ్, మాయావతితో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నారు. మొత్తం 11 మంది రాష్ట్ర మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. భద్రతా అవసరాల సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లను రెండు దశల్లో అందించినట్లు తెలుస్తోంది. మొదటి దశలో 8 మంది నేతలకు, రెండో దశలో మరో 44 మందికి జాకెట్లు ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ ఒక్కో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ విలువ రూ.10 లక్షలని సమాచారం. 2027లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో భారీ బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు వంటి కార్యక్రమాల్లో ప్రముఖ నేతలు పెద్ద సంఖ్యలో ప్రజలను కలుసుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకుల భద్రతపై యూపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అయితే 52 మంది నేతలకు బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ఇవ్వడానికి ఏదైనా నిర్దిష్ట దాడి ముప్పు లేదా ప్రత్యేక నిఘా సమాచారం కారణమా అన్నది అధికారికంగా వెల్లడించలేదు.

# ఆర్కెస్ట్రాపైకి దూసుకెళ్లిన బస్సు

## ఐదుగురి దుర్మరణం





రహదారి పక్కన నిర్వహిస్తున్న ఆర్కెస్ట్రాపైకి బస్సు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బిహార్ పశ్చిమ చంపారన్ జిల్లాలోని బెట్టియా నగర సమీపంలో పరావ్ తోలా బంకట్వాలో జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ బస్సు ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి బెట్టియాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వివరించారు. చిన్న పాప జన్మదినం సందర్భంగా ఈ ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని ఆ కుటుంబం నిర్వహించిందని పోలీసులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఆ పాప తండ్రి కూడా మరణించారని పోలీసులు చెప్పారు. మృతులందరిని గుర్తించామని పేర్కొన్నారు. అతి వేగంతో వెళ్తున్న బస్సు.. ఎదురుగా వస్తున్న ట్రక్కును తప్పించే క్రమంలో ఆర్కెస్ట్రా వైపు బస్సు దూసుకెళ్లిందని వివరించారు. ఈ కార్యక్రమం వద్ద ప్రజలు గుంపుగా ఉన్నారని పోలీసులు చెప్పారు.



# బీజేపీ జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభం

## అధ్యక్షత వహించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతన జాతీయ కార్యవర్గం తొలి సమావేశం ప్రారంభమైంది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో సంస్థాగత నిర్మాణం, పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించనుంది. ఈ సమావేశానికి ముందు వందేమాతరం గీతంలోని ఆరు చరణాలనూ నేతలంతా ఆలపించారు. అనంతరం రాబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ ప్రారంభమైంది. ప్రజా జీవితంలో ప్రధాని మోదీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ కార్యాచరణపైనా చర్చ జరగనుంది. అక్టోబర్ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ప్రధానమంత్రిగా ఆయన పదవీకాలం వరకు సాగిన ప్రయాణాన్ని ప్రజలకు వివరించడంపై చర్చించనున్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నారు. కాగా, బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి పురందేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, డీకే అరుణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# క్లోర్‌ఫెనిరమైన్ మేలియేట్, ఫినైలెఫ్రిన్ హైడ్రోక్లోరైడ్ మందులపై నిషేధం

చిన్నారుల ఆరోగ్య భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్లోర్‌ఫెనిరమైన్ మేలియేట్, ఫినైలెఫ్రిన్ హైడ్రోక్లోరైడ్ అనే రెండు రసాయనాలతో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందుల తయారీ, విక్రయాలు, పంపిణీపై ఆంక్షలు విధించింది. నాలుగేళ్లలోపు పిల్లలకు ఈ మందులను ఉపయోగించరాదని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం తాజా నోటిఫికేషన్ ప్రకారం.. ఈ రెండు రసాయనాలు కలిగిన అన్ని రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందులకు ఈ నిబంధన వర్తిస్తుంది. ఇకపై ఈ మందుల తయారీదారులు ఔషధాల లేబుల్, ప్యాకేజీ ఇన్‌సర్ట్, ప్రచారాల్లో స్పష్టమైన హెచ్చరికలను ముద్రించాల్సి ఉంటుంది. నాలుగేళ్లలోపు చిన్నారులకు ఈ ఎఫ్‌డీసీ ఉపయోగించరాదని వినియోగదారులకు తెలియజేయడాన్ని తప్పనిసరి చేసింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు చేసిన సిఫారసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కాంబినేషన్ మందుల వినియోగం వల్ల పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఇదే సమయంలో సురక్షితమైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. కాగా, ఈ రెండు రసాయనాలతో కూడిన కొన్ని ఎఫ్‌డీసీలపై కేంద్రం గతంలోనే చర్యలు తీసుకుంది. 2025 ఏప్రిల్ 15న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా నిర్దిష్ట కాంబినేషన్ మందులపై ఆంక్షలు విధిస్తూ.. నాలుగేళ్లలోపు పిల్లలకు వాటిని ఉపయోగించరాదనే హెచ్చరికను తప్పనిసరి చేసింది. అయితే, తాజాగా ఆ నిబంధనను ఈ రెండు పదార్థాలు కలిగిన అన్ని ఫార్ములేషన్లకు విస్తరించింది. ఈ నోటిఫికేషన్‌ను ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టం 1940లోని సెక్షన్ 26ఏ కింద జారీ చేశారు. అధికారిక గెజిట్‌లో ప్రచురితమైన తేదీ నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది.




# ఢిల్లీలో మళ్లీ చెలరేగిన నిరసన

## కదం తొక్కిన రిజర్వేషన్ హటావో ఆందోళన్ కార్యకర్తలు

దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ నిరసన చెలరేగింది. ఇటీవలే విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళనలతో దేశం అట్టుడికిపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు నిరసనకారులు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కదం తొక్కారు. జంతర్ మంతర్‌లో 'రిజర్వేషన్ హటావో' పేరుతో ఆందోళనలు చేపట్టారు. బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది నిరసనకారులు ఇందులో పాల్గొన్నారు. వీరిలో పలువురు రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేయగా, కొందరు ఆర్థిక అసమానతల ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. సుమారు 5.4 మిలియన్ల ఫాలోవర్లున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పేజీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. ఆగస్టు 21వ తేదీన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గళం విప్పాలని ఆ పేజీ ఇదివరకే పోస్ట్ పెట్టింది. జంతర్ మంతర్‌లో ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్ హటావో ఆందోళన్ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల వరకు రామ్‌లీలా మైదానంలో నిర్వహించుకునేందుకు తొలుత అనుమతిచ్చారు. కానీ ఒకరోజు ముందు నిరసన వేదికను మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎక్కడికీ వెళ్లేది లేదని, తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు జంతర్ మంతర్‌లోనే శాంతియుతంగా ఆందోళన చేపడతామని నిరసనకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ అగ్నిహోత్రి చెప్పారు. బిహార్ నుంచి ఆందోళనలో పాల్గొన్న ప్రత్యూష్ గౌర్ అనే వ్యక్తి రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దుతున్నారన్నారు. దీనివల్ల ఎక్కువ మార్కులు సాధించిన జనరల్ కేటగిరీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు. ప్రభుత్వాలు నిరసనల తరువాతే ప్రజలు డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవడం సరికాదన్నారు. పాలకులు ప్రజా సమస్యలపై కాకుండా మతాలు, కులాలపై శ్రద్ధ పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

# దొందూ దొందే!

## ఆందోళన కలిగిస్తున్న అమెరికా, ఇరాన్ దేశాధినేతల తీరు



ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి మునుపెన్నడూలేని విధంగా ఆంక్షలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతుంటే.. వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పష్టం చేసింది. ఆ ఆంక్షలు తమను ఇబ్బంది పెట్టినా.. వాటిని అధిగమిస్తామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ గాలీబఫ్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు.. ఇరాన్‌పై విధించే ఆంక్షలను త్వరలోనే వెల్లడిస్తామని యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ తెలిపారు. ఆ దేశానికి సాయమందించే ఏ దేశమైనా ఈ ఆర్థిక ఆంక్షలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. కాగా.. ఆరు నెలలుగా అమెరికా ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. భూతల, వాయు, సముద్ర మార్గాలు, డ్రోన్‌లతో ఎలా దాడులు చేసినా ఎదుర్కొంటామని ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ ఆలీ అబ్దొల్లాహీ తెలిపారు. యుద్ధం వల్ల ఇరాన్ ఆర్థికంగా, సైనికంగా నష్టపోయినప్పటికీ.. హోర్ముజ్‌లో నౌకల రవాణాను అడ్డుకోవడానికి డ్రోన్లు, క్షిపణులను వినియోగిస్తూనే ఉంది. ఈ యుద్ధం వల్ల హోర్ముజ్‌లో నౌకా ప్రయాణాలకు అంతరాయం కలిగి, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం.. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 94.39 డాలర్లకు చేరింది.

సముచితమైన ఒప్పందానికి

### ఇరాన్ సిద్ధంగాలేదు : ట్రంప్

అమెరికా ప్రతిపాదను అంగీకరించేందుకు ఇరాన్ సుముఖత చూపడంలేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ చర్యలను అమెరికా నిత్యం గమనిస్తోందని చెప్పారు. అణ్వాయుధాలను ఇరాన్ సమకూర్చుకోవడానికి వీల్లేదని పునరుద్ఘాటించారు. దీనికి భిన్నంగా వ్యవహరిస్తే తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. హోర్ముజ్ అమెరికా ఆధీనంలోనే ఉందన్న ట్రంప్.. ఇకపై అది తమ భూభాగమని వ్యాఖ్యానించారు.



# మయన్మార్‌లో విషాదం

## బౌద్ధాశ్రమంపై వైమానిక దాడిలో 14 మంది దుర్మరణం

మయన్మార్‌లో విషాదం చోటుచేసుకుంది. సెంట్రల్ సగయింగ్ ప్రాంతంలోని ఒక బౌద్ధ ఆశ్రమంపై సైనిక ప్రభుత్వం జరిపిన వైమానిక దాడిలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 20 మంది కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఆశ్రమంలో ధ్యాన కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఈ దాడి జరగడం పెను విషాదాన్ని నింపింది. మ్యాంగ్ టౌన్‌షిప్‌లోని స్వెల్ లే ఓ గ్రామంలో ఉన్న బౌద్ధ ఆశ్రమంలో వారం రోజుల ధ్యాన శిబిరం కొనసాగుతోంది. భక్తులు ధ్యాన కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో సైనిక విమానం ఆశ్రమాన్ని లక్ష్యంగా చేసుకుని బాంబు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు సహా మొత్తం 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి పైగా గాయపడినట్లు మ్యాంగ్ టౌన్‌షిప్ సివిల్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వెల్లడించారు.

# ఉత్తర కెన్యాలో హెలికాప్టర్ ప్రమాదం



## పైలట్ సహా ఏడుగురి దుర్మరణం

ఉత్తర కెన్యాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకుంది. సాంబురు కౌంటీలోని మారుమూల ప్రాంతంలో సఫారీ హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు అమెరికన్లు సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఈక్వెడార్ జాతీయ నిఘా విభాగం అధిపతి మిచెల్ సెన్సి-కాంటూగి, ఆయన భార్య స్టెఫనీ సెన్సి కూడా ఉన్నారు. కెన్యా సివిల్ ఏవియేషన్ అథారిటీ వివరాల ప్రకారం.. లోయిసాబా కన్జర్వెన్సీ నుంచి ఎవాసో న్గిరో ప్రాంతం వైపు హెలికాప్టర్ వెళ్తోంది. హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు ఉండగా వారిలో ఆరుగురు ప్రయాణికులు, మరొకరు పైలట్. అయితే, బుధవారం ఉదయం 9:13 గంటల సమయంలో సంబూరు కౌంటీలోని మౌంట్ ఒలోలోక్వే వద్దకు హెలికాప్టర్ రాగానే ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో సహాయక చర్యలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మరోవైపు, ఘటనాస్థలిలో మంటలు చెలరేగడంతో సహాయక చర్యలు మరింత క్లిష్టంగా మారినట్లు కెన్యా రెడ్‌క్రాస్ తెలిపింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అమెరికా పౌరులు మృతిచెందినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. మృతుల్లో టెలిముండో సంస్థకు చెందిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ జోస్ అల్బెర్టో సువారెజ్, ఈక్వెడార్ జాతీయ నిఘా కేంద్రం డైరెక్టర్ జనరల్ మిచెల్ సెన్సి-కాంటూగి, ఆయన భార్య స్టెఫనీ సెన్సి ఉన్నారు. హెలికాప్టర్‌ను లేడీ లోరీ హెలికాప్టర్స్ సంస్థ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ఘటనపై కెన్యా విమానయాన అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, హెలికాప్టర్ ప్రయాణ వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.




# అప్పుల ఊబిలో అగ్రరాజ్యం

అగ్రరాజ్యం అమెరికా అప్పుల్లోనూ తన రికార్డులను తానే బద్దలుకొడుతోంది.. ఈ నెల 19 నాటికి అమెరికా అప్పులు ఏకంగా రూ.3,896 లక్షల కోట్ల (40.7 ట్రిలియన్ డాలర్ల)కు చేరాయి. ఈ ఏడాది మార్చిలో అమెరికా అప్పు రూ.3,733 లక్షల కోట్లు (39 బిలియన్ డాలర్లు)కాగా.. కేవలం ఐదు నెలల్లోనే సుమారు మరో రూ.163 లక్షల కోట్లు (1.7ట్రిలియన్ డాలర్లు) అప్పులు చేయడం గమనార్హం. ఇరాన్‌పై యుద్ధంతో రక్షణ వ్యయం భారీగా పెరగడం, సంక్షేమ కార్యక్రమాల కోసం చెల్లింపులు, రుణాలపై వడ్డీల చెల్లింపుల కోసం రుణసేకరణ పెరిగిందని అమెరికా ఆర్థికశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇక అమెరికా రుణాలు పెరుగుతున్నా.. అవి జీడీపీ-రుణ నిష్పత్తికి లోబడే ఉన్నాయని శ్వేతసౌధం ప్రతినిధి కుష్ దేశాయ్ పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యయంలో వృధాను, దుర్వినియోగాన్ని, మోసాన్ని అరికట్టే దిశగా ట్రంప్ ప్రభుత్వం సరైన చర్యలు చేపడుతోందని చెప్పారు. అయితే పెరుగుతున్న రుణాల కారణంగా అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగి.. సాధారణ ప్రజలపై, వ్యాపారాలపై ప్రభావం పడుతోందని బైపార్టిసాన్ పాలసీ సెంటర్ సీఈవో మార్గరెట్ హెచ్చరించారు. కాగా, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలే ఎక్కువగా రుణభారంలో ఉన్నాయి.



# ఉగ్రవాదులపై ఉక్కుపాదం : భారత్‌కు మద్దతుగా పోలాండ్

## ఆ రాయబారి ప్యోటర్ ఆంటొనీ స్విటాల్స్కి వెల్లడి

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ దేశం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని పోలాండ్ రాయబారి ప్యోటర్ ఆంటొనీ స్విటాల్స్కి తెలిపారు. స్వయంగా ఉగ్రవాద బాధితులమైనందున తాము భారత్‌కు ఈ విషయంలో మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అయితే, భారత్‌లో ఉగ్రవాదులు భయానక దారుణాలకు ఒడిగట్టారని అంగీకరించారు. ఈ విషయంలో భారత్‌తో తమ దేశాన్ని పోల్చలేమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో సెంటర్ ఫర్ హోలిస్టిక్ అండ్ ఇంటిగ్రేటెడ్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌లో టెర్రరిస్టులు భయానక దాడులు చేశారు. ఈ విషయంలో మేము భారత్ వైపే ఉన్నాము. టెర్రరిస్టులు ఎక్కడున్నా వెంటాడే హక్కు భారత్‌కు ఉందని గతంలోనే మేము స్పష్టం చేశాము. ఈ విషయంలో మా విధానం స్పష్టంగా ఉంది' అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోలాండ్‌కు చెందిన డ్రోన్‌లను భారత్ వాడిందన్న వార్తలపై కూడా రాయబారి స్పందించారు. పాక్‌ను తప్పుదారి పట్టించేందుకు కొన్ని పోలాండ్ డ్రోన్స్‌ను భారత్ వాడి ఉండవచ్చని అన్నారు. ఈ విషయంలో పాక్‌ను అడ్డుపెట్టుకుని పోలాండ్‌పై వచ్చిన విమర్శలు తమను ఆశ్చర్యపరిచాయని వ్యాఖ్యానించారు. దీని వెనుక ఏదైనా విదేశీ అజెండా ఉందా? అప్పట్లో తనకు అనిపించిందని చెప్పుకొచ్చారు. పలు రంగాల్లో పోలాండ్‌కు భారత్ ప్రభావశీలమైన భాగస్వామిగా ఉందని అన్నారు. విచ్ఛిన్నకర శక్తుల ప్రభావంతో అతలాకుతలం అవుతున్న ప్రస్తుత ప్రపంచానికి స్థిరత్వాన్ని, సుపరిపాలనను అందించే దిశగా భారత్, పోలాండ్ నిలుస్తాయని అన్నారు. రెండో ప్రపంచయుద్ధం సందర్భంగా పోలాండ్ చిన్నారులకు ఆశ్రయమిచ్చిన నవానగర్ మహారాజ్ సర్ దిగ్విజయ్‌సింగ్‌జీ, రంజిత్ సింగ్‌జీ జడేజాను కూడా పోలాండ్ రాయబారి గుర్తు చేసుకున్నారు. పోలాండ్ ప్రజలకు ఆయన మంచిమారాజుగా గుర్తుండిపోయారని తెలిపారు. తమ దేశంలో ఓ కూడలికి ఆయన పేరు కూడా పెట్టుకున్నామని చెప్పారు. తన ఇంటిపేరులో కూడా సంస్కృత మూలాలు ఉన్నాయని అన్నారు. పోలాండ్, భారత్‌లు బింబప్రతిబింబాలని కూడా వ్యాఖ్యానించారు.

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

# ట్రీసా-గాయత్రి జోడీకి కాంస్యం

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జోడీ పుల్లెల గాయత్రి గోపిచంద్- ట్రీసా జాలీ కాంస్య పతకం సాధించింది. శనివారం జరిగిన మహిళల డబుల్స్ సెమీ ఫైనల్స్‌లో ట్రీసా-గాయత్రి జోడీ చైనాకు చెందిన లియు షెంగ్షు, టాన్ నింగ్ చేతిలో 21-18, 13-21, 8-21 తేడాతో ఓటమి పాలైంది. అయితే మహిళల డబుల్స్ విభాగంలో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. అప్పట్లో జ్వాలా గుత్తా-అశ్విని పొన్నప్ప కూడా కాంస్యం గెలిచారు. మళ్లీ 15 ఏళ్ల తర్వాత అదే విభాగంలో ట్రీసా-గాయత్రి కాంస్యం గెలిచి రికార్డు నెలకొల్పారు. మ్యాచ్‌ను చైనా జోడీ దూకుడుగా ప్రారంభించినా.. భారత షట్లర్లు అద్భుతంగా పుంజుకున్నారు. కీలక సమయాల్లో వరుస పాయింట్లు సాధిస్తూ ఆధిపత్యం ప్రదర్శించిన ట్రీసా-గాయత్రి తొలి గేమ్‌ను 21-18తో సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో ఇరు జట్ల మధ్య పోరు నువ్వా-నేనా అన్నట్టుగా సాగింది. స్కోరు 12-12తో సమం కావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే ఆ తర్వాత టాన్ నింగ్-లియు షెంగ్షు జోడీ ఒక్కసారిగా గేర్ మార్చింది. వరుస పాయింట్లు సాధిస్తూ భారత జోడీపై ఒత్తిడి పెంచిన చైనా షట్లర్లు రెండో గేమ్‌ను 21-13తో గెలిచారు. దీంతో మ్యాచ్ నిర్ణాయత్మక మూడో గేమ్‌కు వెళ్లింది. మూడో గేమ్‌లో మాత్రం ట్రీసా-గాయత్రి జోడీ పెద్దగా ప్రతిఘటించలేకపోయింది. ఆరంభం నుంచే చైనా జోడీ ఆధిపత్యం

**15 ఏళ్ల నిరీక్షణకు తెర**

కొనసాగించింది. భారత షట్లర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 21-8తో మూడో గేమ్‌ను ముగించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.









పనిలోనూ, ఆలోచనా విధానంలోనూ మనుషులకు తామేం తక్కువ కాదని ఇప్పటికే కొన్ని హ్యూమనాయిడ్ రోబోలు నిరూపించాయి. ట్రాక్‌పై చిరుతలా పరుగెత్తుతూ రికార్డుల మోత మోగించిన ఉసేన్ బోల్ట్ నెలకొల్పిన ప్రపంచ రికార్డును ఓ హ్యూమనాయిడ్ రోబో బద్దలు కొట్టింది. చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ హానర్ అభివృద్ధి చేసిన లైటినింగ్ అనే హ్యూమనాయిడ్ రోబో 100 మీటర్ల పరుగును 9.32 సెకన్లలో పూర్తి చేసింది. జమైకా స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ 2009 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ 9.58 సెకన్లలోనే 100 మీటర్ల రేసు పూర్తి చేసి వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు దానిని 'లైటినింగ్' అధిగమించింది.

**-బీజింగ్**



# చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్ కెప్టెన్

**అత్యధిక హాఫ్ సెంచరీల్లో సచిన్‌తో అగ్రస్థానం**

లీడ్స్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్ పలు రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. మ్యాచ్ రెండో రోజు ఆటలో అర్ధ సెంచరీ చేసి అత్యధిక హాఫ్ సెంచరీలు(68) చేసిన వారి జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్‌తో సమానంగా అగ్రస్థానంలో నిలిచాడు. తాజాగా మరో అరుదైన ఘనతను జో రూట్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాడిగా రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. పాకిస్థాన్‌తో జరిగిన తొలి టెస్టు మూడో రోజు ఆటలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో ఓపెనర్ అజాన్ అవాయిస్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకోవడంతో రూట్ ఈ అరుదైన రికారక్డును నమోదు చేశాడు. ఈ స్టార్ బ్యాటర్ ఇప్పటివరకు 219 టెస్టు క్యాచ్‌లను అందుకున్నాడు. గతంలో ఈ రికార్డు ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (218 క్యాచ్‌లు) పేరిట ఉండేది. తాజా అజాన్ అవాయిస్ క్యాచ్‌తో స్మిత్ ప్రపంచ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఇక లీడ్స్ టెస్టులో పాకిస్తాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది.

# ప్రపంచ మాజీ బాక్సింగ్ ఛాంపియన్ హత్య

దక్షిణాఫ్రికాకు చెందిన ప్రపంచ మాజీ బాక్సింగ్ ఛాంపియన్ జొలాని టెటే(38) శనివారం దారుణ హత్యకు గురయ్యారు. ఈస్టర్న్ కేప్‌లోని ఆయన నివాసం వద్ద గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపినట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణాఫ్రికా క్రీడలు, కళలు, సాంస్కృతిక శాఖ మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం.. జొలాని టెటే తన కారులో బయటకి వెళ్లి ఇంటికి చేరుకున్నాడు. గేటు తెరుచుకునే వరకు బయటే కారులో వేచి ఉన్నాడు. ఇంతలోనే ఇద్దరు గుర్తు తెలియని దుండగులు తుపాకీలతో కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో జొలాని మరణించగా.. అదే కారులో ఉన్న ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రపంచ టైటిళ్ల నుంచి గిన్నిస్ రికార్డు వరకు..**

జొలాని టెటే తన కెరీర్‌లో ఎన్నో కీలక విజయాలు అందుకున్నాడు. 2007-2008లో డబ్ల్యూబీఎఫ్ ప్రపంచ టైటిల్, 2017, 2019లో డబ్ల్యూబీఓ బాంటమ్‌వెయిట్ ప్రపంచ టైటిల్ గెలుచుకున్నాడు. 2017లో సిబోనిసో గోన్యాపై ప్రపంచ టైటిల్ పోరులో టెటే కేవలం 11 సెకన్లలోనే నాకౌట్ విజయం సాధించాడు. తొలి పంచ్‌తోనే ప్రత్యర్థిని పడగొట్టిన టెటే విజయం.. ప్రపంచ టైటిల్ పోరులో అత్యంత వేగవంతమైన నాకౌట్‌లలో ఒకటిగా నిలిచి గిన్నిస్ రికార్డులకెక్కింది. టెటే ప్రొఫెషనల్ కెరీర్‌లో 29 విజయాలు, 22



నాకౌట్లు, 4 ఓటములు, ఒక నో-కాంటెస్ట్ నమోదు చేశారు. 2022 జులైలో లండన్‌లోని వెంబ్లీ అరేనాలో జాసన్ కన్నింగ్‌హామ్‌పై సాధించిన విజయం ఆయన చివరి బౌట్‌గా నిలిచింది. డోపింగ్ వివాదం కారణంగా 4 సంవత్సరాల నిషేధం ఎదుర్కొన్న అతడు, ఆ నిషేధం ముగిసిన తర్వాత మళ్లీ రింగ్‌లోకి దిగడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది.

## అండర్ 20 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్...

# భారత్‌కు మూడు పతకాలు



అండర్-20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళా రెజ్లర్లు సత్తా చాటుతున్నారు. తాజాగా మరో మూడు పతకా లను ఖాతాలో వేసుకున్నారు. 68 కేజీల విభాగంలో మాన్సీ లాథర్ రజత పతకం సాధించగా.. 57 కేజీల్లో తాన్వి గుండేశ్ మగ్దుమ్, 59 కేజీల్లో కోమల్ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 68 కేజీల విభాగంలో ఫైనల్ పోరులో మాన్సీ లాథర్ చైనాకు చెందిన చెన్‌లింగ్ సాంగ్‌తో తలపడింది. హోరాహోరీగా సాగిన పోరులో మాన్సీ 1-2తో స్వల్ప తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో స్వర్ణం చేజారినా.. రజతంతో మెరిసింది. 57 కేజీల కాంస్య పతక పోరులో తాన్వి గుండేశ్ మగ్దుమ్ అద్భుతంగా రాణించింది. కెనడాకు చెందిన అగ్నియా క్రకోవ్‌స్కాను 10-4తో చిత్తు చేసి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత 59 కేజీల విభాగంలో కోమల్ కూడా మెరిసింది. హంగేరీకి చెందిన ఎడా బాలాజ్‌ను 5-2తో ఓడించి కాంస్య పతకాన్ని దక్కించుకుంది.


**ప్రపంచ ఛాంపియన్‌గా కాజల్!**

భారత యువ రెజ్లర్ కాజల్ ధోచక్ సంచలన ప్రదర్శనతో 76 కేజీల విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో చైనాకు చెందిన జింగ్రు సన్‌పై 7-0తో ఏకపక్ష విజయం సాధించి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. 18 ఏళ్ల కాజల్‌కు ఇది మరో ప్రతిష్మాత్మక విజయం. ఇప్పటికే 2024 అండర్-17 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 69 కేజీల టైటిల్, 2025 అండర్-20 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 72 కేజీల టైటిల్ సాధించింది. ఈ ఏడాది అండర్-23 ఆసియా ఛాంపియన్‌షిప్, బుడాపెస్ట్ ర్యాంకింగ్ సిరీస్‌లోనూ స్వర్ణాలు గెలిచింది. 72 కేజీల విభాగంలో తను శర్మ స్వర్ణం కోసం చివరి వరకు పోరాడింది. జపాన్‌కు చెందిన చిసాటో యోషిడాతో జరిగిన ఫైనల్లో తీవ్రంగా పోరాడిన తను.. 3-5తో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకుంది. 62 కేజీల ఫైనల్లో సవితకు మాత్రం జపాన్ రెజ్లర్ సాకురా ఓనిషి నుంచి గట్టి పోటీ ఎదురైంది. సాంకేతిక ఆధిపత్యంతో 2-12తో ఓటమి ఎదురైనా.. టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సవిత రజతం సాధించింది.

## రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్..

## ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్.. రాజస్థాన్ రాయల్స్ మాజీ కీలక అధికారి, భారత మాజీ క్రికెటర్ జుబిన్ భారుచాను తమతో కలు పుకుంది. భారుచాను 'డైరెక్టర్ ఆఫ్



పెర్ఫార్మెన్స్'గా నియమిస్తున్నట్లు ఎంఐ శనివారం అధికారికంగా ప్రకటించింది. ముంబై ఇండియన్స్ వ్యవస్థలోని వివిధ పనితీరు విభాగాలను సమన్వయం చేస్తూ జట్టు నాయకత్వ బృందంతో కలిసి భారుచా పనిచేయనున్నాడు. 16 ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్‌తో అనుబంధం కొనసాగించిన ఆయన.. ఇప్పుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో కీలక పాత్ర పోషించనున్నాడు. జుబిన్ భారుచాకు ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. 2008లో తొలి ఐపీఎల్ సీజన్ నుంచే రాజస్థాన్ రాయల్స్‌తో అతడి అనుబంధం కొనసాగుతోంది. తొలుత టీమ్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన 2015 వరకు ఆ బాధ్యతల్లో ఉన్నాడు. ఆ తర్వాత 2016-17లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)కు టెక్ని కల్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2018లో తిరిగి రాజస్థాన్ రాయల్స్‌లో చేరి డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్, హై పెర్ఫార్మెన్స్ విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 23 ఆగస్టు 2026 X

## నలుగురు ముఖ్యమంత్రులతో...



పౌరాణికాలు, జానపదాలు రాజ్యమేలుతున్న రోజుల్లో సాంఘిక చిత్రాలతో సామాన్యు లకు చేరువైన నటి ఆమె. కంటనీరు పెట్టి కదిలించినా, నటనతో కనికట్టు చేసినా, పొట్ట చెక్కలయ్యేలా నవ్వించినా ఆమెకే సాధ్యమైంది. అయితేనేం.. షావుకారుగా షావుకారు జానకి ప్రేక్షకుల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారు. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా చిత్రపరిశ్రమ (1950 నుంచి 2023 వరకు)లో కొనసాగిన షావుకారు జానకి ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. దాదాపు నాలుగు తరాల నటీనటులతో కలిసి నటించారు జానకి. ఆమెతో కలిసి పనిచేసిన నలుగురు సినీ నటులు ముఖ్యమంత్రులయ్యారు. వారిలో తెలుగులో ఎన్టీ రామారావు, తమిళంలో కరుణానిధి, డాక్టర్ ఎంజీఆర్, జయలలిత ఉన్నారు. జానకి మంచి నటి మాత్రమే కాదు పాకశాస్త్ర ప్రావీణ్యురాలు. చిత్ర ప్రముఖుల్లో చాలా మంది ఆవిడ చేతి వంట రుచి చూసిన వారే. రకరకాల వంటలు వండటంలో గల అనుభవంతో చెన్నైలో 'ది కోకోనట్ గ్రోవ్' పేరుతో కొంత కాలం రెస్టారెంట్ నడిపారు.




### ఎన్టీఆర్‌తో చిత్ర బంధం

ఎన్టీఆర్ హీరోగా నటించిన తొలి చిత్రం 'షావుకారు'లో హీరోయిన్‌గా జానకి నటించారు. ఆ తర్వాత చాలా చిత్రాల్లో వీరి జంట ప్రేక్షకులను అలరించింది. ఆయన నిర్మాతగా మారి తీసిన తొలి చిత్రం 'పిచ్చి పుల్లయ్య'లో జానకి కూడా ఓ నాయికగా నటించారు. ఎన్టీఆర్ సరసన కృష్ణకుమారి ఆ చిత్రంలో నటిస్తే, అమరనాథ్ పక్కన జానకి నటించారు. మరో విశేషం ఏమిటంటే ఎన్.ఎ.టి. వారి బ్యానర్ లోగోలో వేంకటేశ్వర స్వామి విగ్రహానికి పక్కనే లక్ష్మీదేవిగా జానకిని కూర్చోబెట్టి టైటిల్స్‌లో చూపించడం. 'పాండురంగ మహాత్మ్యం' చిత్రం నుంచి ఇలా లోగోలో జానకి కనిపించడం మొదలైంది. 'సంసారం ఒక చదరంగం' చిత్రంలో చిలకమ్మ పాత్రకు నంది అవార్డ్ పొందారు జానకి. ఆ అవార్డ్‌ను ఆ నాటి ముఖ్యమంత్రి, తన తొలి చిత్ర కథానాయకుడు ఎన్టీఆర్ చేతులమీదుగా ఆమె అందుకున్నారు.

## భాగ్యరాజ్ చివరి చిత్రం.. హాయ్ ట్రైలర్ రిలీజ్

లేడీ సూపర్‌స్టార్ నయనతార, తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం హాయ్. విష్ణు ఎడవన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాను విఘ్నేష్ శివన్, నయనతార, ఎస్ ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా హాయ్ తెలుగు ట్రైలర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుం టుంది. ముఖ్యంగా లెజెండరీ నటుడు భాగ్యరాజ్ నటించిన చివరి చిత్రం ఇదే కావడంతో ఆయన అభిమానులు ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ ట్రైలర్‌లో 'మగాడి జీవితం మూడు రకాలు.. ఒకటి ప్రేమించి పెళ్లి చేసుకోవటం, రెండు పెళ్లి చేసుకు న్నాక ప్రేమించటం, మూడు అటు ప్రేమించలేక ఇటు పెళ్లి గాక బేవరసగా తిరగడం అంటూ భాగ్యరాజ్ తిట్టే సీన్‌తో మొదలైంది.

# 'డూప్స్'కి పనిచెప్పను!



సినిమా ఇండస్ట్రీలో రిస్క్‌తో కూడుకున్న స్టంట్ సీన్స్ లేదా భౌతికంగా కష్టమైన ఘట్టాల కోసం బాడీ డబుల్స్ (డూప్స్) వాడటం సాధారణమైన విషయమే. ఎక్కువగా బాడీ డబుల్స్‌ని బాలీవుడ్‌లో వాడుతుంటారు. ఈ మధ్యనే ఈ ట్రెండ్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల ప్రభాస్ నటించిన కొన్ని సినిమాల్లో కూడా ఆయన బాడీ డబుల్స్‌పై ఎక్కువగా ఆధారపడ్డారంటూ పలు వార్తలు, రూమర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అయితే ఈసారి మాత్రం ప్రభాస్ డూప్స్‌కి పనిచెప్పలేదని సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో ప్రభాస్ బిజీగా ఉన్న విషయం తెల్సిందే. అందులో ఒకటి స్పిరిట్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న ఈ భారీ చిత్రంలో మాత్రం ప్రభాస్ ఎలాంటి డూప్‌ను వాడటం లేదని నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా స్పష్టం చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్‌కి బదులుగా ఒక్క షాట్‌లో కూడా బాడీ డబుల్ కనిపించరని ఆయన ఖచ్చితమైన క్లారిటీ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. ఒక ఇంటర్వ్యూలో ప్రణయ్ మాట్లాడుతూ సాధారణంగా దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన సినిమాల్లో బాడీ డబుల్స్‌ను ఉపయోగించరని, స్పిరిట్‌లోని ప్రతి సన్నివేశాన్ని, రిస్కీ యాక్షన్ సీక్వెన్సులను ప్రభాస్ స్వయంగా చేస్తున్నట్లు ప్రణయ్ రెడ్డి తెలిపాడు. ఈ ప్రాజెక్ట్ పట్ల ప్రభాస్ చూపిస్తున్న అంకితభావాన్ని ఆయన కొనియాడడమే కాకుండా అవసరమైనప్పుడు ప్రభాస్ ఏకంగా రోజుకు 18 గంటల పాటు షూటింగ్‌లో పాల్గొంటూ కష్టపడుతున్నాడని వెల్లడించాడు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 40 శాతానికి పైగా పూర్తయిందని, అనుకున్న ప్రణాళిక ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 5న సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ధృవీకరిం చాడు. ప్రభాస్ కెరీర్‌లో 25వ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న స్పిరిట్‌లో ఆయన ఒక శక్తివంతమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. అత్యంత ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. ఇప్పటికే స్పిరిట్ నుంచి వచ్చిన పోస్టర్స్, ఆడియో గ్లిమ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొన్నాయి. మరి ఈ సినిమాతో ప్రభాస్– సందీప్‌రెడ్డి వంగా ఎలాంటి రికార్డులు బద్దలుకొడతారో చూడాలి.

## ఖలీఫా 2-ది లెగసీ సీక్వెల్ రెడీ!



పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ఖలీఫా' (ఖలీఫా–2) ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా తెలుగులోనూ విడుదలైంది. ఇక్కడ పెద్దగా ప్రమోషన్స్ లేకపోవడంతో సినిమాకు మార్కెట్‌లో తగినంత బజ్ రాలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మలయాళ వెర్షన్‌కు భిన్నమైన స్పందనలు వస్తున్నాయి. అయితే 'ఖలీఫా' టీమ్ సడెన్‌గా ఓ సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమా సక్సెస్ మీట్‌లోనే 'ఖలీఫా 2'ను అధికారికంగా ప్రకటించడంతో పాటు టైటిల్‌ను కూడా వెల్లడించింది. 'ఖలీఫా 2 – ది లెగసీ' పేరుతో సీక్వెల్ తెరకెక్కనుంది. ఈ సీక్వెల్‌లో మోహన్‌లాల్ కీలకమైన ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఆయన మంబరక్కల్ అహ్మద్ అలీ పాత్రను పోషించనుండగా.. మొదటి భాగంలో హీరోగా నటించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఆమిర్ అలీగా మరోసారి కనిపించనున్నారు. మొదటి భాగంలో కొనసాగిన కథనే సీక్వెల్‌లో ముందుకు తీసుకెళ్లనుం డగా.. ఈసారి అహ్మద్ అలీ పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండనున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగం చూసిన వారికి మోహన్‌లాల్ పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమిర్ అలీ తాతగా మోహన్‌లాల్ కీలకమైన పాత్రలో కనిపించి మెప్పించారు. టోవినో థామస్ కూడా సహాయక పాత్రలో నటించారు. జిను వి. అబ్రహామ్, సూరజ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఇప్పటికే ఉన్న పాత్రలతో పాటు మరికొన్ని కొత్త పాత్రలను కూడా పరిచయం చేయనున్నట్లు సమాచారం. మొదటి భాగం విడుదలైన వెంటనే సీక్వెల్‌ను ప్రకటించడం, అందులో మోహన్‌లాల్‌ను కీలక పాత్రలోకి తీసుకు రావడం ఇప్పుడు మలయాళ సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.

## సి.కళ్యాణ్‌ను ఢీకొట్టబోతున్న బండ్ల గణేశ





తెలుగు నిర్మాతల మండలిలో ఎన్నికల శంఖారావం మ్రోగింది. గత కొంతకాలంగా ఈ అసోసియేషన్ ఎన్నికలు జరపాలని పలువురు నిర్మాతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఎట్టకేలకు వారి కోరిక నెరవేరబోతోంది. సెప్టెంబర్ 6న ఎన్నికలను నిర్వహించి అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలకు విజేతలను ప్రకటిస్తారు. అయితే ఇప్పటికే నామినేషన్స్ ప్రక్రియ మొదలైంది. ఆగస్ట్ 17 నుంచి నిర్మాతల మండలి ఎన్నికలకు నామినేషన్స్‌ను స్వీకరిస్తున్నారు. ఇది 24వ తేదీ వరకూ కొనసాగుతుంది. ఆ తర్వాత ఒకటి రెండు రోజులు విత్ డ్రాస్ కోసం గడువు ఇచ్చి, 28న తుది జాబితాను ప్రకటిస్తారు. వీరందరికీ సెప్టెంబర్ 6న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ఎన్నికలు జరుగుతాయి. ఇదే రోజు సాయంత్రానికి ఫలితాలను వెల్లడిస్తారు. తెలుగు నిర్మాతల మండలికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్‌తో పాటు చిన్న నిర్మాతలకు మధ్య హోరాహోరీ పోరు సాగుతూ ఉంటుంది. తాజాగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ నుంచి ఈసారి అధ్యక్ష పదవికి ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ రంగంలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఈ పదవికి సి.కళ్యాణ్ పోటీ పడుతున్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాలకు బ్రేక్




## కోలీవుడ్ కీలక నిర్ణయం

తమిళ చిత్ర పరిశ్రమలో నిర్మాతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదల నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకాదు.. షూటింగులు, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఆపేయాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. పరిశ్రమలో చాలాకాలంగా కొనసాగుతున్న సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతో నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా థియేట్రికల్ రిలీజ్, ఓటీటీ విడుదలకు మధ్య ఉన్న గ్యాప్ విషయంలో నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య విభేదాలు ఉన్నాయి. ప్రస్తుతం సినిమా థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల్లోనే ఓటీటీలోకి వస్తుండటంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గిందని ఎగ్జిబిటర్లు చెబుతున్నారు. థియేటర్‌లో విడుదలైన తర్వాత కనీసం 8 వారాల గ్యాప్ ఉండాలని వారు కోరుతున్నారు. అదే సమయంలో సినిమాల ద్వారా వచ్చే ఆదాయాన్ని నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ఎలా పంచుకోవాలనే అంశం పైనా చర్చ జరుగుతోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్నట్టే తమిళనాడులో కూడా పర్సంటేజ్, రెంటల్ విధానంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ సమస్యలన్నింటికీ ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిష్కారం చూపాలని తమిళ నిర్మాతలు కోరుతున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో నిర్మాతలు సమ్మె దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తమిళ నిర్మాతలు ఆశించినప్పటికీ.. ఇప్పటివరకు అలాంటి పరిస్థితులు కనిపించలేదని తెలుస్తోంది. దీంతో షూటింగులు, పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొత్త సినిమాల విడుదలలు నిలిచిపోతే ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని నిర్మాతలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయం అమలైతే సెప్టెంబర్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న పలు భారీ, క్రేజీ సినిమాలపై ప్రభావం పడనుంది. ఇప్పటికే విడుదల తేదీలు ఖరారైన సినిమాలు వాయిదా పడే అవకాశం ఉండటంతో ఈ సమస్య త్వరగా పరిష్కారం కావాలని తమిళ సినీ వర్గాలు కోరుకుంటున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలోనూ పరిస్థితి ఇలాగే ఉంది.. ఇక్కడ కూడా నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ఓటీటీ గ్యాప్, రెంటల్, రెవెన్యూ షేరింగ్ వంటి అంశాలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమిళనాడులో ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తే.. భవిష్యత్తులో తెలుగు చిత్ర పరిశ్రమ కూడా అదే తరహాలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.